రాజేంద్రప్రసాద్ ఇంట విషాదం.. చంద్రబాబు, పవన్ సంతాపం

8 లో..

తెలుగు దినపత్రిక

RNI APTEL/1999/00110

# కబురు

KABURU TELUGU DAILY

ఇదండీ..కబురు..




సంపుటి : 22 సంచిక : 299 | ఆదివారం అక్టోబర్ 06 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5

## త్వరలో తెలంగాణ నుంచి ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతి



కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 5

తెలంగాణ నుంచి ఫిలిప్పీన్స్‌కు త్వరలో బియ్యం ఎగుమతి చేయనున్నామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పౌర సరఫరాల భవన్ నుంచి ఫిలిప్పీన్స్ ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి రోజేర్స్‌తో ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాణ్యత పరమైన కారణాల వల్ల గత కొన్నేళ్లుగా భారత్ నుంచి ఫిలిప్పీన్స్ బియ్యం దిగుమతి చేసుకోవడం లేదనే విషయం ప్రస్తావనకు వచ్చిందని మంత్రి అన్నారు. తెలంగాణలో ధాన్యం దిగుబడులు గణనీయంగా పెరగడంతో పాటు నాణ్యత మెరుగుపడినందున బియ్యం ఎగుమతిపై చర్చలు జరుపుతున్నట్లు చెప్పారు.



## కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల

### 9.4కోట్ల రైతుల ఖాతాల్లో రూ.20వేలకోట్లు జమ

### మహారాష్ట్రలో ప్రారంభించిన ప్రధాని మోడీ

కబురు న్యూస్,ముంబై,అక్టోబర్ 5

ప్రధాని నరేంద్ర మోదీ కిసాన్ సమ్మాన్ నిధి విడుదల చేశారు. మహారాష్ట్ర పర్యటనలో భాగంగా వాశింలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నిధుల విడుదలను ప్రారంభించారు. 18వ విడుతలో 9.4కోట్ల మంది రైతుల ఖాతాల్లో దాదాపు రూ.20వేలకోట్లు జమ కానున్నాయి. ఈ సందర్భంగా నమో షెత్కారీ మహాసమ్మాన్ నిధి యోజన సైతం ప్రారంభించారు. దేశవ్యాప్తంగా రైతులకు కేంద్ర ప్రభుత్వం ఏటా రూ.6వేల చొప్పున మూడు విడుతల్లో కిసాన్ సమ్మాన్ నిధిని నేరుగా రైతుల ఖాతాల్లో సమ చేస్తున్న విషయం తెలిసిందే. తొలి విడుతలో ఏప్రిల్ జూలై మధ్య.. రెండో విడుతలో ఆగస్టు- నవంబర్.. మూడో విడుతలో డిసెంబర్-మార్చి మధ్య కేంద్రం సాయాన్ని రైతులకు అందిస్తున్నది. ఇక ఇప్పటి వరకు రూ.3.45 లక్షల కోట్ల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసింది. కిసాన్ నిధులు సమ కాని రైతులు తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలని.. ఇందు కోసం అధికారిక వెబ్‌సైట్‌లో సంప్రదించాలని కేంద్ర సూచించింది. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, రాజీవ్ రంజన్ సింగ్, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రులు దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్ పవార్, మంత్రి సంజయ్ రాథోడ్ పాల్గొన్నారు. వెబ్‌కాస్ట్ ద్వారా దేశ వ్యాప్తంగా 732 కృషి విజ్ఞాన కేంద్రాలు (కెవికెలు), 1 లక్షకు పైగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, 5 లక్షల కామన్ సర్వీస్ సెంటర్‌లతో సహా దాదాపు 2.5 కోట్ల మంది రైతులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. పీఎం కిసాన్ నిధుల విడుదల రోజును.. పీఎం కిసాన్ ఉత్సవ్ దివస్‌గా జరుపుకుంటూ వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పథకం ద్వారా రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం అందించి.. తద్వారా వారి జీవనోపాధిని పెంచడానికి ప్రభుత్వం చేస్తోందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకాన్ని 24 ఫిబ్రవరి 2019న ప్రారంభించారు. ఈ పతకం కింద భూమి కలిగిన ప్రతి రైతుకు మూడు సమాన వాయిదాల చొప్పున సంవత్సరానికి రూ. 6,000 అందిస్తోంది. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకంలో భాగంగా ఇప్పటి వరకు 18 విడతలు నిధులు పంపిణీ చేయగా.. ఈ మొత్తం రూ. 3.45 లక్షల కోట్లు దాటిందని, దేశ వ్యాప్తంగా 11 కోట్ల మందికి పైగా రైతులు లబ్ది పొందారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

## మూసీ నిర్వాసితులను రెచ్చగొట్టడం తగదు

### బిఆర్ఎస్ నేతలపై మంత్రి సీతక్క ఫైర్



కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 5

మూసీ నిర్వాసితులను బీఆర్ఎస్ నాయకులు రెచ్చగొట్టేలా వ్యవహరిస్తోందని మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. ఇవాళ గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.. మూసీ నిర్వాసితులకు ప్రభుత్వం పక్కా ఇండ్లను కేటాయిస్తుందన్నారు. నిర్వాసితులను ఆగం చేస్తూ.. బీఆర్ఎస్ రాజకీయ అక్కసు డ్రామాలడుతుందన్నారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుంది. ప్రధాని మోదీ రైతులకు నల్ల చట్టాలను అమలు చేస్తే కేసీఆర్‌మద్దుతు పలికారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతులు పట్టించుకోలేదు. కనీసం సన్నవడ్లకు బోనస్ ఇవ్వలేదు. ఏకకాలంలో రూ. లక్ష రుణమాఫీ చేయలేదు. ఇప్పుడు రైతుల పేరుతో దొంగ ధర్నాలు చేస్తున్నారు. ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్లుగా రైతుల కోసం బీఆర్ఎస్ మొసలి కన్నీరు పెడుతుంది. రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌లేదు. వేల ఫామ్‌హౌస్‌లకు ఫ్రీ కరెంట్‌ఇచ్చిన కేసీఆర్‌పేదల బాగు కోసం పట్టించుకోలేదు. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంది. రాష్ట్రంలో ఎక్కడ చూసిన ఇందిరమ్మ ఇల్లు కనిపిస్తున్నాయి.

## బిజెపి, బిఆర్ఎస్ రెండూ ఒక్కటే

### - మంత్రి పొన్నం ప్రభాకర్



కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 5

కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలల పాలన విజయవంతంగా సాగిందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఆర్థిక ఇబ్బందులు అధిగమించి హామీలు నెరవేస్తున్నామన్నారు. 'రైతుల పేరుతో మొన్న భాజపా.. నేడు భారాస ఆందోళనకు దిగాయి. ఆ రెండు పార్టీలు ఒకటే.. అందుకే ఒకరి తర్వాత ఒకరు ఆందోళన చేశారు. వరద నష్టం రూ.10వేల కోట్లు జరిగితే.. కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది కేవలం రూ.400 కోట్లు. మంత్రి కొండా సురేఖ విషయంలో సంయమనం పాటించాల్సి ఉంది. ఆమె వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నాక సినిమా వాళ్లు స్పందించడం సరికాదు. వ్యాఖ్యలను మంత్రి వెనక్కి తీసుకున్నాక సమస్య ముగిసినట్టే. బలహీనవర్గాల మహిళా మంత్రి ఒంటరి కాదు' అని పొన్నం ప్రభాకర్ అన్నారు.

## చెరువు కబ్జా చేసిన ఎన్ కన్వెన్షన్ నిర్మాణం

### నాగార్జునపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

### మాదాపూర్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు



హైదరాబాద్,అక్టోబర్5 అక్కినేని నాగార్జున పై మాదాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేశారు.



## యూట్యూబర్ హర్షసాయిపై లుక్‌అవుట్ నోటీసులు

కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 5

యూట్యూబర్ హర్షసాయి కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. అతడిపై నార్సింగి పోలీసులు లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. హర్షసాయిపై గత నెలలో అత్యాచారం కేసు నమోదైంది. తనపై అత్యాచారం చేశాడని, నగ్నచిత్రాలు సేకరించి బ్లాక్‌మెయిల్ చేశాడని ఓ సినీ నటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న హర్షసాయి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## హైడ్రా ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం.. గెజిట్ విడుదల



కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 5


హైదరాబాద్ విపత్తు స్పందన, ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ ఏజెన్సీ(హైడ్రా)కి విస్తృతాధికారాలు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. ఈ మేరకు శనివారం రాజ్‌భవన్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఇకపై హైడ్రా చేపట్టబోయే అన్ని కార్యకలాపాలకు చట్టబద్ధత లభించింది. ఏ చట్టం ప్రకారం ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసిందన్న ప్రశ్నలు తలెత్తడంతో.. జీహెచ్ఎంసీ చట్టం 1955ను సవరించింది. నగరంలోని జలాశయాలు, ఇతర ఆస్తులను కాపాడేందుకు అధికారిని లేదా సంస్థను ఏర్పాటు చేసే అధికారాన్ని ప్రభుత్వానికి కట్టబెడుతూ.. జీహెచ్ఎంసీ చట్టంలో కొత్తగా 374 బి సెక్షన్‌ను చేర్చింది. ఆ అర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోద ముద్ర వేయడంతో గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. ఈ ఆర్డినెన్స్ తో హైడ్రా మరింత బలోపేతంకానుంది. ఈ చట్టాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించనున్నట్లు తెలుస్తోంది.

## ఆన్‌లైన్ బెట్టింగ్ ఉచ్చులో యువత

### ఎడాపెడా అప్పులతో కుటుంబాలు దివాళా

### ఆత్మహత్యలకు ప్రేరేపిస్తున్న అప్పులు

### నిజామాబాద్ ఘటన తాజా ఉదాహరణ



కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 5

ఆన్‌లైన్ బెట్టింగ్ ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపుతోంది. ఇదో వ్యసనంగా మారింది. ముఖ్యంగా యువత దీని ఉచ్చులో పడుతోంది. విచ్చలవిడిగా సెల్ ఫోన్ వాడకంతో అందులో యాప్‌లత ద్వారా ఎంతోమంది మోసపోయి, ఇల్లుగుల్ల చేసుకుంటున్నారు. సులభంగా డబ్బులు సంపాదించొచ్చనే ఆశతో ఎంతోమంది బెట్టింగులు ఆడుతున్నారు. ఆ క్రమంలో దానికి బానిసలుగా మారి అప్పుల పాలవుతున్నారు. వాటిని ఎలా తీర్చాలో అర్థం కాక చివరికి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఇలా తమతో పాటు కుటుంబం మొత్తాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్నారు. ఇలాంటి వారిలో విద్యార్థులే ఎక్కువగా ఉంటున్నారు. శ్రేయోభిలాషులు, పోలీసులు ఎంత హెచ్చరించినా బెట్టింగ్‌కు బానిసైన వారు వినే పరిస్థితిలో ఉండడం లేదు. అప్పుల ఊబిలో కూరుకుపోయి కుటుంబాలను రోడ్డు మీదకు తెస్తున్నారు. చివరికి ఆస్తులు అమ్మినా సరిపోనంతగా అప్పులు పేరుకుపోయి.. చివరికి కుటుంబం ఆత్మహత్య చేసుకుంటున్న ఘటనలు ఇటీవల పెరిగిపోయాయి. తాజాగా నిజామాబాద్ ఘటనే ఇందుకు నిదర్శనం. ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన సురేశ్, హేమలత దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి హరీశ్ అనే ఒక్కగానొక్క కుమారుడు ఉన్నాడు.

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

## సంపాదకీయం

# కెరీర్‌లో ఉన్నతి సాధించాలంటే..!



కెరీర్‌లో త్వరగా ఎదగాలని ఎవరు కోరుకోరు చెప్పండి! అయితే చేసే పనికి తగిన గుర్తింపు లభించకపోవడం, టెక్నాలజీలో వస్తోన్న మార్పులకు అనుగుణంగా విషయ పరిజ్ఞానం పెంపొందించుకోలేకపోవడం.. ఇలా కారణమేదైనా కొంతమంది కెరీర్ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంటుంది. తద్వారా చేస్తున్న ఉద్యోగంలో సంతృప్తి ఉండకపోగా.. పనిపై క్రమంగా ఆసక్తి తగ్గిపోతూ ఉత్పాదకత కూడా దెబ్బతింటుంది. మరి, అలా జరగకూడదంటే కొన్ని అంశాల్లో మనల్ని మనం మెరుగుపరచుకోవాలంటున్నారు నిపుణులు. ఫలితంగా కెరీర్‌నూ పరుగులు పెట్టించచ్చంటున్నారు.

### వాటిని మర్చిపోయారా?

ఉద్యోగమంటే రోజూ చేసే పనులే కాదు.. నిర్ణీత వ్యవధిలో పనికి సంబంధించిన కొన్ని లక్ష్యాలనూ నిర్దేశించుకోవాలంటున్నారు నిపుణులు. ఉదాహరణకు.. మీరు చేసే పనిలో కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడం, సాంకేతిక విషయాల్లో పరిజ్ఞానం సంపాదించడం.. ఇలా మీరు ముందు ముందు ఏ అంశాలపై పట్టు సాధించాలనుకున్నారో వాటి కోసం కాస్త సమయం కేటాయించాలి. ఇది ప్రత్యక్షంగా మీకే కాదు.. పరోక్షంగా మీ ఉద్యోగానికీ ఉపయోగపడుతుంది. తద్వారా కెరీర్‌లో వేగంగా ఉన్నతి సాధించచ్చు. అయితే ఈ విషయంలో చాలామంది 'మాకు రోజువారీ పనులకే సమయం సరిపోదు.. ఇక మిగతా విషయాలపై ఎలా దృష్టి సారించగలం?' అంటూ లక్ష్యాలను పూర్తిగా పక్కన పెట్టేస్తుంటారు. కానీ మనసుంటే మార్గముంటుందన్నట్లు.. ఓ ప్రణాళిక ప్రకారం పనుల్ని సమన్వయం చేసుకోగలిగితే నిర్దేశించుకున్న లక్ష్యాలపై శ్రద్ధ పెట్టడం పెద్ద కష్టమేమీ కాకపోవచ్చు.

### నిత్య విద్యార్థిగా..!

కెరీర్‌లో ఎదగాలంటే నిత్య విద్యార్థిగా ఉండడం ఎంతో ముఖ్యమన్న విషయం తెలిసిందే! అయినా చాలామంది ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేస్తుంటారు. కెరీర్‌లో త్వరితగతిన అభివృద్ధి సాధించకపోవడానికి ఇదీ ఓ కారణమే అంటున్నారు నిపుణులు. అందుకే చేస్తున్న పనికి సంబంధించిన అంశాలపై పూర్తి పట్టు సాధించడం, అందులో వస్తోన్న మార్పుల్ని గ్రహించి వాటిపై పరిజ్ఞానం పెంచుకోవడం తప్పనిసరి అంటున్నారు. ఇలా ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూ ఉంటే పనిని మరింతగా ఆస్వాదించచ్చు. ఈ చురుకుదనమే మనల్ని అనుకున్నంత త్వరగా అందలమెక్కిస్తుంది.

### ఒకే సంస్థలో ఉన్నా..

ఒకే సంస్థలో ఎక్కువ కాలం పాటు పనిచేయడం వల్ల ఉద్యోగంలో ఉన్నతిని సాధించలేమనుకుంటారు చాలామంది. అందుకే జీతభత్యాలు, ప్రమోషన్లు వెంటవెంటనే వచ్చే సంస్థలేంటో అన్వేషించి మరీ పదే పదే కంపెనీలు మారుతుంటారు. అయితే ఈ ఆలోచన తప్పంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఒకే కంపెనీలో పనిచేసినా చురుగ్గా మనం ఎంచుకునే బాధ్యతలు, మనకున్న నైపుణ్యాలే మనల్ని ఉన్నత స్థితికి తీసుకెళ్తాయని చెబుతున్నారు. ఈ క్రమంలో కొత్త బాధ్యతల్ని స్వీకరించడానికి ఉత్సాహం చూపడం, ఓ సీనియర్‌గా కొత్తగా చేరిన ఉద్యోగుల్ని మీరు గైడ్ చేసే విధానం.. వంటివన్నీ మీ కెరీర్‌ని పరుగులు పెట్టించేవే! కెరీర్ అభివృద్ధిలో ఇంటర్ పర్సనల్ కమ్యూనికేషన్ స్కిల్స్ పాత్ర కూడా కీలకమే అంటున్నారు నిపుణులు. అందుకే 'నా పనేదో సమయానికి పూర్తి చేసుకుంటే చాలు' అన్న ధోరణి వీడి.. బృందాన్ని కలుపుకొనిపోయే తత్వాన్ని అలవర్చుకోమంటున్నారు. అలాగే పైఅధికారులతో నమ్రతగా ఉంటూ.. మీ పని గురించి ఎప్పటికప్పుడు వారికి తెలియజేస్తున్నట్లయితే పని పట్ల మీరు చూపించే ఉత్సాహం, అంకితభావం.. వంటివన్నీ వారికి అర్థమవుతాయి. ఫలితంగా కెరీర్‌లో ఉన్నతి సాధించే అవకాశం ఉంటుంది.

# వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు గాయత్రీదేవిగా భద్రకాళి అమ్మవారు

ప్రసిద్ధ భద్రకాళీ అమ్మవారి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి అభిషేకాలతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భద్రకాళీ అమ్మవారిని గాయత్రీదేవిగా సర్వాంగ సుందరంగా అలంకరించారు. దర్శించుకునేందుకు భక్తులు ఆలయ ప్రాంగణంలో క్యూలైన్లలో బారులు తీరారు. భద్రకాళీ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. దర్శనమిస్తున్నారు. ఉత్సవాల్లో రెండో రోజైన శుక్రవారం అమ్మవారు అన్నపూర్ణేశ్వరిగా దర్శనమిచ్చారు. ఉదయం మకర, సాయంత్రం చందప్రభ వాహనంపై ఊరేగారు. తొమ్మిది రోజులపాటు జరిగే ఉత్సవాలలో అమ్మవారు రోజుకో అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. ధ్వజారోహణంతో మొదలయ్యే శరన్నవరాత్రి ఉత్సవాలు, తెప్పోత్సవంతో ముగియనున్నాయి. ద్రాద్రి సీతారామచంద్రస్వామివారి ఆలంయలో దేవిశరన్నరాత్రి మహోత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. లక్ష్మీతాయరు అమ్మవారు సంతానలక్ష్మిగా భక్తులకు దర్శనమిస్తున్నారు. అమ్మవారికి మహానివేదన, అనంతరం మహిళలతో సామూహిక కుంకుమార్చన నిర్వహిచారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్ ఉచ్చులో యువత

మొదటిపేజీ తరువాయి
అతణ్ని మంచిగా చదివించి ప్రయోజకుడిని చేయాలని తల్లిదండ్రులు భావించారు. అందుకు అనుగుణంగానే హరీశ్‌ను చదివించేందుకు రాత్రింబవళ్లు వ్యవసాయం చేస్తూ కష్టపడుతున్నారు. అయితే కుమారుడు మాత్రం వారి ఆశలపై నీళ్లు చల్లాడు. ఎప్పుడూ ఫోన్ చూసుకుంటూ ఉండేవాడు. ఎంత మందలించినా వినిపించుకునేవాడు కాదు. దీంతో చేసేదేమీ లేక వారు చెప్పడం మానేశారు. అయితే అలా చేయడమే కుటుంబం మొత్తం ప్రాణాలు పోవడానికి కారణం అవుతుందని ఆ రోజు వారు ఊహించి ఉండరు. ఎప్పుడూ ఫోన్ చూస్తుండే హరీశ్ సులభంగా డబ్బులు సంపాదిద్దామని అనుకున్నాడు. పైగా ఎప్పుడూ ఆన్ లైన్ బెట్టింగ్ యాప్‌లు సోషల్ మీడియాలో కనిపిస్తుండడంతో వాటికి బాగా ఆకర్షితుడయ్యాడు. అనుకున్నదే తడవుగా బెట్టింగులు పెట్టడం మొదలుపెట్టాడు. అదే క్రమంలో దానికి బానిసగా మారిపోయాడు. దాన్ని ఆడకుండా ఉండలేకపోయాడు. అలా వందలు, వేలు, లక్షల్లో పెట్టి అప్పుల పాలయ్యాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు కుమారుడు హరీశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఎంత మేర అప్పు చేశావంటూ ప్రశ్నించగా రూ.30లక్షలు అంటూ షాక్ ఇచ్చాడు. దీంతో వారు గుండెలు పగిలేలా రోదించారు. అంత అప్పు ఎలా తీర్చాలంటూ తీవ్ర కలత చెందారు. అప్పులు తీర్చేందుకు ఉన్న కాస్త పొలాన్ని అమ్మేశారు. అయినా అవి తీరలేదు. వాటిని తీర్చే మార్గమూ వారికి కనిపించలేదు. మరోవైపు అప్పులు ఇచ్చిన వారి నుంచి వేధింపులు పెరిగిపోయాయి. దీంతో చేసేదేమీ లేక అందరూ కలిసి ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ముగ్గురూ కలిసి ఇంట్లోనే ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. దీంతో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. రోజూ తమతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడిన ఆ దంపతులు.. కుమారుడు చేసిన పనికి ప్రాణాలు తీసుకున్నారని కన్నీటిపర్యంతం అయ్యారు. ఇలాంటి కుమారుడు ఎవరికీ ఉండొద్దని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యువతీయువకులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఈజీ మనీ కోసం పాకులాడవద్దని, ముఖ్యంగా ఆన్ లైన్ బెట్టింగుల జోలికి మాత్రం వెళ్లవద్దంటూ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు.

# చెరువు కబ్జా చేసిన ఎన్ కన్వెన్షన్ నిర్మాణం

మొదటిపేజీ తరువాయి
తమ్మిడికుంట చెరువు కబ్జాచేసి ఔకన్వెన్షన్ నిర్మించారని పోలీసులకు ఫిర్యాదు అందింది. మాదాపూర్ పోలీసులకు జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి ఫిర్యాదు చేశారు. నాగార్జునపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని భాస్కరరెడ్డి పోలీసులను కోరారు. లీగల్ ఒపీనియన్‌కు పంపించారు మాదాపూర్ పోలీసులు. నాగార్జునకు చెందిన ఔ కన్వెన్షన్‌ను ఇటీవలే కూల్చివేసిన విషయం తెలిసిందే. చెరువును కబ్జా చేసి ఔ కన్వెన్షన్ నిర్మించారని హైడ్రా దాన్ని కూల్చివేసింది. తుమ్మిడికుంట చెరువులో 3 ఎకరాల 30 గుంటల భూమిని ఆక్రమించి ఔ కన్వెన్షన్ కట్టారని ఎప్పటి నుంచో ఆరోపణలు ఉన్నాయి. కాగా దాని పై హైడ్రాకు మరోసారి ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులు పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. చెరువు ఆక్రమణకు గురైనట్టు నిర్ధారించి..కూల్చివేతలకు ఆదేశాలు ఇచ్చారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య.. జంబో జేసీబీలతో కన్వెన్షన్‌ను గంటల వ్యవధిలోనే అధికారులు కూల్చివేశారు.కాగా దీని పై నాగార్జున స్పందిస్తూ.. ఆ భూమి పట్టా భూమి అని.. ఒక్క అంగుళం ట్యాంక్ ఎ÷-లాన్ కూడా ఆక్రమణకు గురికాలేదన్నారు.. ప్రైవేట్ స్థలంలో నిర్మించిన భవనమిదని.. కూల్చివేత కోసం గతంలో ఇచ్చిన అక్రమ నోటీసుపై స్టే కూడా మంజూరు చేసినట్లు నాగార్జున తెలిపారు. తాజాగా ఇప్పుడు మరోసారి నాగ్ పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు కసిరెడ్డి భాస్కరరెడ్డి. మరి దీని పై నాగార్జున ఎలా స్పందిస్తారో చూడలి. మరోవైపు మంత్రి కొండా సురేఖ సమంత, అక్కినేని ఫ్యామిలీ పై కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే. దాంతో కొండా సురేఖ పై నాగ్ లీగల్ యాక్షన్ కు సిద్ధమయ్యారు.

# హైడ్రా ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం.. గెజిట్ విడుదల

మొదటిపేజీ తరువాయి
అప్పటివరకు హైడ్రాకు ఈ ఆర్డినెన్స్ రక్షణగా ఉండనుంది.ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఆర్డినెన్స్‌పై గవర్నర్ పలు సందేహాలు వ్యక్తం చేయగా.. పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ నివృత్తి చేయడంతో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోద ముద్ర వేశారు. చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు, ఆట స్థలాలు సహా ప్రభుత్వ ఆస్తుల్ని సంరక్షించడంతో పాటు ప్రకృతి వైపరీత్యాల సమయంలో రక్షణ చర్యలు, భారీ వర్షాలు కురిసినప్పుడు ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుని క్రమబద్ధీకరించడం, అగ్నిమాపకశాఖ సేవలకు ఎన్‌వోసీ జారీచేయడం తదితర లక్ష్యాలతో జులై 19న జీవో ఎం.ఎస్ 99 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసింది. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల పరిధిలో ఓఆర్ఆర్ వరకు ఉన్న ప్రాంతాన్ని హైడ్రా పరిధిలో చేర్చారు. హైడ్రా ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ విభాగం, విపత్తు నిర్వహణ విభాగాలు ఇప్పటికే పనిచేస్తుండగా.. ఆర్డినెన్స్‌తో మరిన్ని కీలక అధికారాలు హైడ్రాకు దఖలు పడ్డాయి. ఆ విభాగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఇటీవలే పలువురు ఉన్నతాధికారులు సిబ్బందిని ప్రభుత్వం కేటాయించింది.

# మూసీ నిర్వాసితులను రెచ్చగొట్టడం తగదు బిఆర్ఎస్ నేతలపై మంత్రి సీతక్క ఫైర్

మొదటిపేజీ తరువాయి
సామాజిక న్యాయానికి కాంగ్రెస్ కేరాఫ్అడ్రస్. త్వరలోనే పేదలకు ఇందిరమ్మ ఇళు నిర్మించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుంది' అని మంత్రి సీతక్క అన్నారు. గడ్డ అన్నారం మార్కెట్ ల కు మంచి పేరు ఉందని, నూతన పాలకవర్గం కష్టపడి పనిచేయాలని మంత్రి సీతక్క తెలిపారు. ఈ క్రమంలో ప్రజా సమస్యలపై చేసిన చిలుక మధుసూదన్ రెడ్డి చైర్మన్ పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. రైతులకు మరింత ఉపయోగపడేలా ఈ మార్కెట్‌ను తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. కాంగ్రెస్ రైతు సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు రైతులు చేరుకునేలా నూతన పాలకవర్గ సభ్యులు పనిచేయాలన్నారు.

# ఉదయనిధిపై ఆరోపణల వ్యవహారం పవన్ కళ్యాణ్‌పై తమిళనాటి ఫిర్యాదు

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై మదురైలో కేసు నమోదు అయ్యింది. తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయానిధి స్టాలిన్‌ను ఉద్దేశించి పవన్ కళ్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు గాను మధురైలోని కమిషనరేట్‌లో వాంజినాధన్ అనే న్యాయవాది ఫిర్యాదు ఇచ్చాడు. సనతాన ధర్మంపై ఉదయానిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను పవన్ వక్రీకరించి మాట్లాడాడని ఫిర్యాదులో తెలిపాడు. వెంటనే అతడిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరాడు. తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయానిధి స్టాలిన్ సనాతన ధర్మంపై గత ఏడాది సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. సనాతన నిర్మూలన సభలో ముఖ్య అతిథిగా హాజరైన స్టాలిన్ మాట్లాడుతూ.. మనం డెంగ్యూను, దోమలను, మలేరియాను లేదా కరోనాను వ్యతిరేకించలేం. వాటిని నిర్మూలించాల్సిందే.

# భారీగా పెరిగిన కూరగాయల ధరలు.. టమోటా కిలో ఎంత ఉందో తెలుసా..?



మార్కెట్లో కూరగాయల ధరలు మండిపోతున్నాయి.. తెలుగు రాష్ట్రాల్లో దాదాపు అన్ని కూరగాయలూ సెంచరీ మార్క్‌కు చేరువ అవుతున్నాయి. ధరలతో సామాన్యులు తిప్పలు పడుతున్నారు.. రూ.500 తీసుకెళ్తే ఐదారు రకాల కూరగాయలు తెచ్చుకోవడం కష్టంగా మారిందంటున్నారు వినియోగదారులు.. అయితే.. టమోటా ధరలు మాత్రం.. తగ్గేదేలేదంటూ భారీగా పెరుగుతున్నాయి. వాస్తవానికి టమోటా లేని కూర ఉండదనే చెప్పాలి. కూరల్లో ఉల్లికి ఎంత ప్రాధాన్యత ఉంటుందో అంతే ప్రాధాన్యత టమోటాకి కూడా ఉంటుంది. అలాంటి టమోటా ధరలు ఇప్పుడు అమాంతం పెరిగిపోయాయి. గడిచిన వారం రోజులుగా టమోటా ధర రోజురోజుకు పెరుగుతూ వస్తుంది. పెరుగుతున్న టమోటా ధరతో వినియోగదారులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ధర పెరగటానికి గల కారణాలు ఏంటో స్పష్టంగా తెలియడం లేదు. మార్కెట్ లో వ్యాపారులు, దళారీల మాయజాలమా? లేక డిమాండ్ కు తగ్గ సరఫరా లేకపోవడమే కారణమా అన్న విషయం ఎవరికీ అంతుచిక్కడం లేదు. ఇటీవల కాలంలో ఉల్లి ధర అమాంతంగా పెరిగినట్లే ఇప్పుడు టమోటా ధర కూడా సెంచరీ కావడంతో వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు. మార్కెట్ టమాట కిలో ధర 80 నుంచి 100 వరకు పలుకుతోంది. అయితే.. టమోటో ఒక్కటే కాదు.. ఇతర కూరగాయల ధరలు కూడా మండిపోతున్నాయి.. మార్కెట్ లో దాదాపు అన్ని కూరగాయల ధరలు రూ.80వరకు పలుకుతున్నాయి..కిలో టమోటా సెప్టెంబర్ మూడవ వారంలో 15 నుండి 20 రూపాయల వరకు ఉండేది. తరువాత సెప్టెంబర్ నాలుగవ వారానికి ఆ ధర 45 నుండి 50 రూపాయల వరకు పెరిగింది. ఇప్పుడు ఆ ధర 90 నుండి 100 రూపాయలకు చేరింది. ఈ ధర ఇంతటితో ఆగే అవకాశాలు లేవని మరింత పెరుగుతుందని అంటున్నారు వ్యాపారులు. పెరుగుతున్న టమోటా ధరతో కొందరు వ్యాపారులు, దళారీలు ఇదే అదునుగా తమ అక్రమ వ్యాపారాలకు పదును పెడుతున్నారు.వ్యాపారులు టమోటాను కృత్రిమ కొరత సృష్టిస్తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇటీవల టమోటా ధర పెరిగిన సందర్భంలో వినియోగదారులు దాదాపు టమోటా వాడకం తగ్గించారు. ఇప్పటికే హోటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ లో టమోటా వాడకం తగ్గించారు. టమోటా ధర పెరగడంతో హోటల్ నిర్వాహకులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పెరుగుతున్న టమోటా ధరలను అదుపు చేయాలని కోరుతున్నారు వినియోగదారులు.టమోటా ధరలు గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు కూడా వెంటనే అప్రమత్తమై సమీక్షలు నిర్వహిస్తున్నారు. ధర పెరగడానికి గల కారణాల పై విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం దసరా నవరాత్రులు కొనసాగుతున్నాయి. పండుగ కారణంగా టమోటా వాడకం కూడా పెరిగింది. అయితే వాడకానికి తగ్గ టమోటా లేకపోగా, ఉన్న టమోటా ధర కాస్త ఆకాశాన్ని అంటుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో టమోటా భారం తమ పై పడకుండా చూడాలని కోరుతున్నారు వినియోగదారులు..

# దేశానికి రోల్ మోడల్‌గా 'భూమాత'.. అతి త్వరలో అందుబాటులోకి పోర్టల్

తెలంగాణలో ధరణి ప్లేస్‌లో భూమాత పోర్టల్ రానుంది. అతి త్వరలోనే భూమాత పోర్టల్‌ను అందుబాటులోకి తెస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేశానికే రోల్ మోడల్‌గా భూమాత ఉండబోతోందన్నారు పొంగులేటి. ధరణి సమస్యలకు చెక్ పెట్టేలా.. అందరికి భద్రత కల్పిస్తూ భూమాత రానున్నట్లు వెల్లడించారు.ధరణి మాడ్యుల్స్, టెక్నికల్ ఇబ్బందులు లేకుండా భూమాత పోర్టల్ తీసుకురానుంది రేవంత్ సర్కార్. ఇప్పటివరకూ ఒక్కసారి అప్లికేషన్ తిరస్కరణకు గురైతే, అప్పిలేట్ అవకాశం లేకుండా సివిల్ కోర్టుకు వెళ్లాల్సి ఉండేది. అయితే, కొత్త చట్టంలో ఈ విధానానికి చెక్ పెట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవస్థను కూడా ఆన్‌లైన్‌లో చేపట్టాలని భావిస్తున్నట్లు సమాచారం.గత ప్రభుత్వం హయాంలో తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌లో సమస్యలు ఉన్నాయని గుర్తించిన రేవంత్ ప్రభుత్వం.. వాటి పరిష్కారంపై దృష్టి సారించింది. ధరణిలో సమస్యలు, మార్పులు-చేర్పులు ఇతర అంశాలపై ప్రత్యేక కమిటీ వేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ధరణి సమస్యల పరిష్కారానికి మరింత లోతుగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ధరణి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలన్నారు. సవరణలపై కొత్త సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దీనిపై అఖిలపక్ష సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తీసుకున్నారు. ప్రజల అభిప్రాయాలు, సూచనల ఆధారంగా సమగ్ర చట్టం రూపొందించారు. దీంతో కమిటీ నివేదిక ఆధారంగా సవరణలపై ప్రజాభిప్రాయం పరిగణనలోకి తీసుకుని కొత్తగా భూమాత పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువస్తోంది రేవంత్ సర్కార్.ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ధరణి పోర్టల్ ప్రక్షాళనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళుతుంది. ఈ క్రమంలోనే.. ధరణి సమస్యల పరిష్కారానికి కమిటీ కూడా స్పెషల్ డ్రైవ్‌లో వచ్చిన అప్లికేషన్లపై సమీక్షించింది. ధరణి డ్రైవ్‌లో పరిష్కరించిన దరఖాస్తులపైనా చర్చించింది. ధరణి కమిటీ అధ్యయనం తర్వాత పూర్తి స్థాయి భూసమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపడుతోంది. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి వల్ల లక్షలాది మంది రైతులు ఇబ్బందులు పడ్డారని కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడ్డారు.

# స్నేహ సొసైటీలో బతుకమ్మ సంబరాలు




**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్, అక్టోబర్ 5 :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో స్నేహ ప్రాజెక్టులో పనిచేస్తున్న ఆయా విభాగాల సిబ్బందితో కలిసి బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మహిళా మణులు ఎంతో సంతోషంగా సహజసిద్ధమైన రకరకాల రంగురంగుల పువ్వులతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు.బతుకమ్మ పాటలను ఆలపిస్తూ,బతుకమ్మ ఆటను ఆడారు.దీంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా స్నేహ సొసైటీ దివ్యంగా పాఠశాల నిర్వాహకులు,సిబ్బంది మాట్లాడుతూ,జిల్లా పాలనయాత్రాంగానికి ప్రజలకు, మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణలో జరుపుకునే పండుగలు బోనాల పండుగ బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. ప్రతి సంవత్సరం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. స్నేహ సొసైటీ అంటేనే స్నేహితుల మధ్య పండుగను జరుపుకోవడం ఇంట్లో కన్న ఇక్కడ జరుపుకోవడం ఎంతో సంతోషకరంగా ఉంటుందని అన్నారు. స్నేహ సొసైటీలో స్నేహితులందరితో సంతోషంగా బతుకమ్మను అందరం కలిసి రంగు రంగుల పూలతో పేర్చి బతుకమ్మ ఆడడం సంతోషంగా ఉందని అన్నారు.స్నేహ సొసైటీలో దివ్యాంగుల పాఠశాల సిబ్బంది,అందుల పాఠశాలలోని సిబ్బంది,టార్గెటేడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న మహిళ సిబ్బందితో ఈ పండుగను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ముఖ్యంగా తెలంగాణలో మహిళలు జరుపుకునే అత్యంత గొప్ప పండుగని చెప్పారు.ఈ పండుగలు గత పదేళ్లకు పైగా ప్రతి సంవత్సరం బోనాల పండుగ,బతుకమ్మ జరపడం ఎంతో సంతోషంగా ఉందని స్నేహ సొసైటీలో మహిళ సిబ్బంది పేర్కొన్నారు.ఈ బతుకమ్మ ఉత్సవాల్లో స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, సుజాత, స్నేహ టార్గెటేడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు మొయిజ్ అహ్మద్, స్నేహ సొసైటీ ప్రాజెక్ట్ లోని ఆయా విభాగాల్లోని సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు




**కబురు న్యూస్,నిజామాబాద్, అక్టోబర్ 05 :** కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా జయంతి ఉత్సవాలు జరిపారు.కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్,ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్,బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో,ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్,జిల్లా యువజన,క్రీడల శాఖ అధికారి ముత్తెన్న,కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్,పర్యవేక్షకుడు పవన్ తదితరులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా,పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత,బడుగు, బలహీన,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు.జయంతి వేడుకల్లో వివిధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## కబ్జాదారులకు కొమ్ముకాస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి




**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్,అక్టోబర్ 5 :**

నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండలం మునిపల్లి గ్రామంలో దళితుల భూములను దౌర్జన్యంగా కబ్జా చేస్తున్న కబ్జాదారులకు కొమ్ముకాస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు.శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులు మాట్లాడారు. కబ్జాలు చేస్తూ, దౌర్జన్యానికి పాల్పడుతున్న 12 మంది పైన చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన సుమారుగా 50 మంది దళితులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బాధితుడు రావట్ల నచ్చన్న మాట్లాడుతూ మాదిగ కులానికి చెందిన నాకు ఒక ఎకరం భూమి ఉన్నదని, కానీ ఆ భూమిని గ్రామానికి చెందిన కొందరుకబ్జా చేస్తూ అందులో శివలింగం ప్రతిష్టాపన చేసుకున్నారని, ఇదేమిటి అని అడిగిన మమ్మల్ని దుర్భాషలాడుతూ దౌర్జన్యానికి పాల్పడుతున్నరన్నారు.ఈ విషయమై జక్రాన్ పల్లి మండల పోలీస్ స్టేషన్లో ఎస్ హెచ్ ఒ కు ఫిర్యాదు చేయగా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఫిర్యాదు పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పోలీసుల పై పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి సైతం కబ్జా చేస్తున్న వారికి వత్తాసు పలకడం సమంజసం కాదన్నారు. స్థానికంగా కొందరు రాజకీయ నాయకులు కబ్జాదారులకు వత్తాసు పలుకుపుతున్నారని ఆరోపించారు. తమ ఫిర్యాదును పట్టించుకోని ఆర్మూర్ ఎమ్మెల్యే, డిచ్పల్లి సిఐ, జక్రాన్ పల్లి ఎస్సై లపై అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జెల్ల మజ్ను, గుమ్మెర్ల గంగారం, గుమ్మర్ల నరసయ్య, సాగర్, గోపి, భూమేష్, రాహుల్, అభి, గైని రమేష్, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ లో నాలుగో ర్యాంకు సత్తా చాటిన కోణాల సమితారెడ్డి

### విద్యార్థిని సమితా రెడ్డిని ఘనంగా సత్కరించిన కళాశాల యాజమాన్యం






**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 5** బాన్సువాడ పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు కోణాల గంగారెడ్డి కూతురు కోణాల సమితారెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ 2023-2024 విద్యా సంవత్సరానికి గాను విడుదల చేసిన ర్యాంకుల్లో బిఇ సివిల్ విభాగంలో కోణాల సమితారెడ్డి 82.77 గ్రేడుతో నాలుగో ర్యాంకు సాధించడంతో సమితారెడ్డి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. సమితారెడ్డి హైదరాబాదులోని మాతృశ్రీ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యాభ్యాసాన్ని పూర్తి చేసి, యూనివర్సిటీ స్థాయిలో నాలుగో ర్యాంకు సాధించడం పట్ల కళాశాల యాజమాన్యం, బంధుమిత్రులు కోణాల సమితారెడ్డిని అభినందించారు.

## సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు




### - రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం... ఎమ్మెల్యే తోట

**కబురు న్యూస్ మద్నూర్ అక్టోబర్ 5** రైతుల సంక్షేమం కోసం అనునిత్యం ప్రభుత్వం పాటుపడుతుందని, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ పంటలను విక్రయించి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. శనివారం మద్నూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో సోయా కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంత్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సోయా పంటకు 4892 రూపాయలు మద్దతు ధర ప్రకటించిందని, రైతులు మార్కెట్ యార్డులో పంటను అమ్మి మద్దతు ధరను పొందాలన్నారు. పంట కొనుగోలు నిబంధనను సడలించి పూర్తిస్థాయిలో పంటను కొనుగోలు చేసే విధంగా సంబంధిత మంత్రి దృష్టికి తీసుకువెళ్తానని ఆయన రైతులకు భరోసా కల్పించారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయని ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి, హన్మాండ్లు,స్థానిక నాయకులు , రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## జిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు చేయూత



**కబురు న్యూస్ శంకరంపేట్ అక్టోబర్ 5** నారాయణఖేడ్ నియోజకవర్గం శంకరంపేట్ మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన మేకల శైలజ నిరుపేద ఒంటరి మహిళకు గుర్రపు మచ్చేందర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్ సాగర్, సంతోష్ నాయక్,తాజా మాజీ ఉపసర్పంచ్ నారాయణ, మొగులమ్మ, మండల నాయకులు అరుణ్ కుమార్ , గువ్వ నారాయణ, నాగయ్య, నరసయ్య, లింగం, మహేష్, శంకరయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతతో ముందుకు వెళ్లాలి... సుదర్శన దండి స్వామీజీ



**కబురు న్యూస్ కోరుట్ల అక్టోబర్ 5**



కోరుట్ల మండల కేంద్రంలో దేవీ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఉత్సవ నిర్వాహకుల ఆహ్వానం మేరకు శనివారం సుదర్శన దండి స్వామీజీ దుర్గామాత మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతతో ముందుకు వెళ్లాలని, ప్రతి ఒక్కరూ మానవత్వంతో మెలగాలని ఆయన భక్తులకు సూచించారు. ఈ సందర్భంగా స్వామిని భక్తులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండపాల నిర్వాహకులు, భక్తులు దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు

## ఓటరు నమోదును ప్రారంభించిన తపస్ నాయకులు

**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 5**



బాన్సువాడ పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో శనివారం తపస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భునేకర్ సంతోష్ మాట్లాడుతూ పట్టబద్రులుగా పూర్తి చేసిన వారు తప్పనిసరిగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఈనెల ఆరో తేదీ లోపు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తపస్సు జిల్లా ప్రధాన కార్యదర్శి భునేకర్ సంతోష్, కిష్టయ్య,నరసయ్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**కబురు న్యూస్ కామారెడ్డి అక్టోబర్ 5**

వైద్యాధికారులు సమయపాలన పాటించాలని, సమయపాలన పాటించని వైద్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం రోజున ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో డాక్టర్ల హాజరు రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. ఉదయం గం. 9-45 ని.ల వరకు కూడా పలువురు వైద్యులు ఆసుపత్రి విధులకు హాజరు కాకపోవడాన్ని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, తహసీల్దార్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలల నిరవధిక బందుకు నిర్ణయం

**- ప్రైవేట్ డిగ్రీ కళాశాల సంఘం అధ్యక్షులు అంబోజి హరిప్రసాద్..**

**- ప్రధాన కార్యదర్శి సంజీవ్ రెడ్డి..**

**కబురు న్యూస్, నిజామాబాద్ టౌన్,అక్టోబర్ 05 :**

గత 2 సంవత్సరములుగా రాష్ట్ర ప్రభుత్వం నుండి ఫీజు విడదల కాకపోవడం పై దసరా తర్వాత డిగ్రీ కళాశాలలో నిరవధిక బంద్ కు నిర్ణయం తీసుకున్నట్లు డిగ్రీ కళాశాల సంఘం అధ్యక్షులు అంబోజి హరిప్రసాద్,ప్రధాన కార్యదర్శి సంజీవ్ రెడ్డిలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో కూడా ఉన్నత విద్యను పూర్తిగా నిర్లక్ష్యంకు గురికావడం,ఫీజు బకాయిల గురించి ఎన్ని సార్లు రాష్ట్ర మంత్రులు,అధికారుల చుట్టు తిరిగినా,ముఖ్యమంత్రిని ఎన్ని సార్లు కలువడానికి ప్రయత్నించిన కనీసం సమయం ఇవ్వక పోవడం బాధకరమన్నారు. మంత్రులు,అధికారులు,ముఖ్యమంత్రి విద్యాసంస్థల సమస్యను కనీసం వినే ప్రయత్నంకూడా చేయకపోవడంతో డిగ్రీ కళాశాలల్లో రాష్ట్ర అసోసియేషన్ నిర్ణయం మేరకు దసరా లోపు ఫీజు బకాయిలు చెలించకుంటే లేదా ఫీజు బకాయిలపై ముఖ్యమంత్రి నుండి స్పష్టమైన హామీ వచ్చే వరకు తెలంగాణా యూనివర్శిటీ పరిధిలోని అన్ని ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు దసరా సెలువులు పూర్తి అయినా తర్వాత కళాశాలలు తెరవకూడదని నిర్ణయించినట్లు తెలిపారు. ఇదే విషయాన్ని యూనివర్శిటీ అధికారులకు కూడా తెలుపుతామని,తెలంగాణా యూనివర్శటీ ప్రైవేట్ డిగ్రీ కళాశాల సంఘం నాయకులు తెలిపారు.

## బీజేపీ అభ్యర్థి ని గెలిపించేందుకు కృషి చేస్తా...

**- బీజేపీ నాయకులు సుదర్శన్..**

**కబురు న్యూస్, బోధన్ అక్టోబర్ 05..**



ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి ని భారీ మెజారిటీతో గెలిపించేందుకు తన శాయ శక్తుల కృషి చేస్తానని బీజేపీ నాయకులు, మండల ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల కన్వీనర్ సిర్ప సుదర్శన్ అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ బోధన్ రూరల్ మండల ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల కన్వీనర్ గా నియమించిన బీజేపీ పార్టీ పెద్దలకు, నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్ష పదవికి ముగ్గురు పోటీ...



**కబురు న్యూస్, బోధన్ అక్టోబర్ 05..**



నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్ష పదవికి ముగ్గురు పోటీ చేస్తున్నారు. శుక్రవారం జారీ చేసిన ఎన్నికల నోటిఫికేషన్ లో భాగంగా శనివారం పట్టణంలోని మహాలక్ష్మి కళ్యాణ మండపంలో ఎన్నికల అధికారులు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్ష పదవికి 3, ప్రధాన కార్యదర్శి పదవికి 6, కోశాధికారి పదవికి 7, ఉపాధ్యక్ష పదవికి 5, కార్యదర్శి పదవికి 6, నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు పోశెట్టి, లోల శంకర్, ఎంబెల్లి శంకర్, అజయ్, సాయిలు లు తెలిపారు.

## ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలి



**కబురు న్యూస్,నందిపేట్,అక్టోబర్ 05 :**

నందిపేట్ మండలనికి చెందిన పత్రి కన్నయ్య గోసంగిను బలవంతంగా ఇద్దరు వ్యక్తులు షేక్ రిజ్వాన్ (పాషా), దిశెట్టి సురేష్ లు తీసుకెల్లి గణపతి నిమజ్జనం జరిగిన చెరువులో ఇనుప ముక్కలకోసం కన్నయ్యను బెదిరించి బలవంతంగా చెరువులో దింపి తన చావుకు కారణమైన ఈ ఇద్దరిని కఠినంగా శిక్షించాలనీ వారిపై ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని,ఎస్సి 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నిరగొండ బుచ్చన్న,గోసంగి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాజేష్ బాధిత కుటుంబసభ్యులతో కలిసి అడిషనల్ పోలీస్ కమిషనర్ ని అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గోసంగి సంఘం ఉపాధ్యక్షులు కళ్లెం రాజు,ఎడపల్లి అధ్యక్షులు సదుల వీరేశం,పత్రి చందు,పత్రి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ టార్చ్ ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్








**కబురు న్యూస్ కామారెడ్డి అక్టోబర్ 5**

క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి కప్ 2024 టార్చ్ రిలే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుచున్నదని, ప్రతీ క్రీడాకారుడు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సిరిసిల్ల ఓ.ఆర్.ఆర్. రోడ్డులో శనివారం రోజున జిల్లాకు చేరుకున్న సి. ఎం. కప్ కు స్వాగతం పలికి, జెండా ఊపి రన్ ను ప్రారంభించారు. క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, గ్రామ స్థాయికి క్రీడలను తీసుకువెళ్ళడానికి రాష్ట్ర వ్యాప్తంగా సి. ఎం. కప్ ను గ్రామం, మండలం, జిల్లాల్లో వివిధ విభాగాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుచున్నది. జిల్లాలో 48 కి.మీ. సాగుతుందని, ఓ.ఆర్.ఆర్. సిరిసిల్ల రోడ్ నుండి కామారెడ్డి బస్ స్టాండ్ వరకు 10 కి.మీ. రన్ నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో దాదాపు 100 మంది క్రీడాకారులు, ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్.క్యాడేట్ లు పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, డి.ఎస్పిరాజేశ్వర్ రావు, జిల్లా యువజన సంక్షేమ అధికారి జగన్నాథన్, మున్సిపల్ కమిషనర్ సుజాత, అధికారులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ కార్డు సర్వేను పరిశీలించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి



**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్5**



బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డులో రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టులో భాగంగా డిజిటల్ కార్డు ఇంటింటి సర్వేను శనివారం సబ్ కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబ సభ్యుల యొక్క వివరాలను నమోదు చేసి, అధికారులు సమగ్రంగా దర్యాప్తు చేసి డిజిటల్ కార్డులను అందజేయనున్నట్లు, కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేసేటప్పుడు క్షుణ్ణంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. . ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మల్లి కార్జున్ రెడ్డి, మున్సిపల్ ఉద్యోగులు తులా శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, అంజు, సురేందర్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 5**

బాన్సువాడ పట్టణంలోని జ్ఞాన సరస్వతి దేవాలయంలో జరుగుతున్న దేవీ నవరాత్రులలో భాగంగా శనివారం అమ్మవారు గాయత్రి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సంతోష్ శర్మ, విజయ్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు మధ్యాహ్నం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



# కొడుకు చేసిన అప్పులకు కుటుంబం బలి

**- ఆన్ లైన్ బెట్టింగులో చేసిన అప్పులు తీర్చలేక కొడుకుతో సహా దంపతుల ఆత్మహత్య..**

**- ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామంలో తీవ్ర విషాదం..**







**కబురు న్యూస్,బోధన్,ఎడపల్లి, అక్టోబర్ 5 :**

ఆన్ లైన్ బెట్టింగులో కొడుకు చేసిన అప్పులు తీర్చలేక ఓ కుటుంబం తనువు చాలించింది.అప్పుల కోసం తన వ్యవసాయ భూమిని అమ్మినా అప్పులు తీరకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యారు.తనయుడితో సహా దంపతులు ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు.నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామంలో తీవ్ర విషాద సంఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకోగా,శనివారం ఉదయం వెలుగులోకి వచ్చింది.ఈ విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్నారు.ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం జిల్లాలో సంచలనం సృష్టించింది.దీనికి సంబంధించిన వివరాలు స్థానికులు,పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి.నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకోవడంతో తీవ్ర విషాదం చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన రంగణవేని హరీష్( 22) కరోనా సమయంలో ఆన్ లైన్ బెట్టింగ్ లకు అలవాటు పడి కుటుంబాన్ని తీరని అప్పుల్లో ముంచేశాడు.ఒకటి కాదు రెండు కాదు ఏకంగా కుటుంబ స్థోమతకు మించి 30 లక్షల రూపాయలు అప్పులు చేశాడు.కొడుకు చేసిన అప్పులు తీర్చడానికి ఏలాంటి దారి లేక తండ్రి తనకు ఉన్న వ్యవసాయ భూమిని అమ్మేశాడు.వ్యవసాయ భూమి అమ్మి 12 లక్షల వరకు అప్పులు చెల్లించాడు.12 లక్షల కట్టినప్పటికి ఇంకా 18 లక్షలు మిగిలి ఉండడంతో,తీవ్ర మనస్థాపానికి గురయ్యారు.దీంతో ఏమి చేయలేక కుటుంబం మొత్తం తనువు చాలించాలని నిర్ణయం తీసుకున్నారు.ఇందులో భాగంగానే తండ్రి రంగాణవేని సురేష్ (53),తల్లి హేమలత (45),కొడుకు హరీష్ లు రాత్రి సమయంలో తాము నివాసముంటున్న అద్దె ఇంట్లోనే ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు.విషయం తెలుసుకున్న ఎడపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పరిశీలించి కేసు నమోదు చేశారు.మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.దంపతులకు హరీష్ ఒక్కడే కొడుకు కాగా,కుటుంబం మొత్తం ఆత్మహత్యతో ఆ కుటుంబానికి భవిష్యత్తు లేకుండా పోయింది.వడ్డేపల్లి గ్రామంలోని సురేష్ కిరాణా షాప్ నడుపుకుంటూ జీవితాన్ని గడుపుతున్నారు.తన కొడుకు సురేష్ పదవ తరగతి వరకే చదువుకున్నాడు.ఒకే కొడుకు కావడంతో తల్లిదండ్రులు హరీష్ ను గారాబంగా పెంచారు.తల్లిదండ్రులు చేసిన గారాబంతో ఆన్ లైన్ బెట్టింగ్ తో పాటు క్రికెట్ బెట్టింగ్ కు అలవాటు పడ్డాడు.ఈ క్రమంలోనే ఆన్ లైన్ బెట్టింగ్ లో 30 లక్షల వరకు అప్పులు చేశాడు.చివరకు కొడుకు చేసిన అప్పులు తీర్చలేక కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకుంది.ఘటన స్థలాన్ని బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# తిమ్మాపూర్ వెంకన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు





**కబురు న్యూస్ బీర్కూర్ అక్టోబర్ 5**
మండలంలోని తిమ్మాపూర్ గ్రామ శివారులో గల వెంకటేశ్వర ఆలయాన్ని శనివారం ఎమ్మెల్యే తోటా లక్ష్మీకాంతరావు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజును ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి...









**ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు**

**కబురు న్యూస్ జుక్కల్ అక్టోబర్ 5**
జుక్కల్ నియోజకవర్గం లో అభివృద్ధి పనులు పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యాలయానికి వచ్చిన ప్రజల నుండి సమస్యలను ఎమ్మెల్యే తెలుసుకొని వారికి ఆభయం కల్పించారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు ఇప్పించాలని మహేష్ కుమార్ గౌడ్ కి వినతి



**కబురు న్యూస్, నిజామాబాద్, అక్టోబర్ 5 :**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గల ఈఎస్ఐ డిస్పెన్సరీ హాస్పటల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ హౌస్ కీపింగ్,సెక్యూరిటీ గార్డ్ ల ఆర్మీలో పెండింగ్ వేతనాలు ఇప్పించాలని ఐఎన్టియుసి జిల్లా నాయకులు మల్యాల గోవర్ధన్ ఆధ్వర్యంలో ఆర్అండ్ బి అతిథి గృహంలో తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి వినతి పత్రం అందజేశారు.హాస్పటల్లో పనిచేస్తున్న హౌస్ కీపింగ్ సెక్యూరిటీ గార్డ్ ఆఫీస్ సిబ్బందికి ఆరు నెలలుగా వేతనాలు పెండింగ్ ఉండడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని,కాంట్రాక్టర్ జీవో ప్రకారం వేతనాలు చెల్లించడం లేదని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు.జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వేతనాలు అందే విధంగా చూస్తానని మహేష్ కుమార్ గౌడ్ కార్మికులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ హాస్పిటల్ కాంట్రాక్ట్ హౌస్ కీపింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు యాదమ్మ,కార్యదర్శి శ్రావణ్,నాయకులు సావిత్రి,ముంతాజ్,గండెమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# టిజిఓ అధ్యక్షుడిగా అలుక కిషన్ ఏకగ్రీవంగా ఎన్నిక

**రాష్ట్ర స్థాయిలో ఉద్యోగుల సమస్యలు (పిఆర్సి,317 జివో) త్వరలోనే సాదించుకుంటాం..**



**కబురు న్యూస్,నిజామాబాద్ అక్టోబర్ 05 :**
అధ్యక్ష పదవికి అలుక కిషన్ సరైనోడని, టి జి ఓ ఎన్నికలు నిజామాబాద్ లో ఎకగ్రీవంగా జరగడం అభినందనీయమని రాష్ట్ర అధ్యక్షుడు వేలూరి శ్రీనివాస్ అన్నారు. శనివారం నిజామాబాద్ టి ఎన్ జి ఓ హాల్ లో టి జి ఓ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా అలుక కిషన్, ప్రధాన కార్యదర్శిగా అమృత్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, టీజీవో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్యామ్, దండు స్వామి, జగదీశ్వర్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సాయి రెడ్డి, నిజామాబాద్ జిల్లా సహధ్యక్షులు జలగం తిరుపతి రావు, ఉపాధ్యక్షులు రాములు, కోశాధికారి దేవి సింగ్, కార్యవర్గ సభ్యులుగా ప్రవీణ్ కుమార్, వినయ్ కుమార్ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు వేలూరి శ్రీనివాస్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికలు జరిగడం అది ఏకగ్రీవంగా నిర్వహించడం అనేది గొప్ప విషయం అన్నారు. టీఎన్ జి ఓ లో అధ్యక్షుడిగా పని చేసి ఈ రోజు టి జి ఓ అధ్యక్షుడిగా యంగ్ అండ్ డైనమిక్ లీడర్ అలుక కిషన్ ఎన్నీకవ్వడం గొప్ప విషయం అని ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్నమన్నారు.నిజామాబాద్ లో గెజిటెడ్ ఉద్యోగులకు మంచి నాయకుడు దొరికాడని అన్నారు. సమస్యలు అన్ని జిల్లా స్థాయిలోనే పరిష్కారం చూపేందుకు కృషి చేయాలని కోరారు. గత పదేళ్లుగా టి ఎన్ జి ఓ చైర్మన్ గా పని చేసిన అనుభవంతో టిజిఓలో ఉద్యోగులకు అండగా ఉండాలని అన్నారు.పి అర్ సి విషయంలో,317 జివో,16 డిమాండ్స్ సాధించుకునేందుకు రాష్ట్ర స్థాయిలో కృషి చేస్తామని అన్నారు.మన డిమాండ్ లను త్వరలోనే తప్పక సాదించుకుంటామని అందుకోసం కొద్దిగా ఓపిక పడదామని అన్నారు.సమన్వయం తో పని చేస్తే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. గెజిటెడ్ ఉద్యోగులకు సొసైటీ ఎందుకు ఉండకూడదని,రెండు సంవత్సరాల కంటే ఎక్కువ ఒకచోట ఉండే అవకాశం లేకుండా చేసి ప్రభుత్వాలు హౌసింగ్ సొసైటీ ఏర్పాటు చేసుకోకుండా చేస్తున్నారని,టి జి ఓ ఉద్యోగులు కూడా హౌసింగ్ సొసైటీ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.ఎన్నికల కంటే ముఖ్యం ఉద్యోగుల శ్రేయస్సు ముఖ్యమని ఎన్నికల్లో త్యాగాలు చేస్తూ ఎన్నికలు సజావుగా సాగేందుకు సహాయ సహకారాలు అందించిన అందరికీ ధన్యవాదాలు అన్నారు.అలుక కిషన్ మాట్లాడుతూ,టి ఎన్ జి ఓ అధ్యక్షుడిగా ఉంటూ రాష్ట్ర స్థాయిలోనే నిజామాబాద్ సంఘానికి గుర్తింపు తీసుకువచ్చామని ఉద్యోగులను కలుపుకొని పోయి అత్యధికంగా కార్యక్రమాలు చేసిన ఘనత టి ఎన్ జి ఓ ఉద్యోగులకు దక్కిందని అన్నారు. అందులో నేను ముఖ్య పాత్ర పోషించేందుకు గర్విస్తున్నానని ఉద్యోగులను కంటికి రెప్పలా కాపడుకున్నామని డిప్టీని ఓ ఎమ్మెల్యే తిడుతూ,తల్లి పేరుతో బూతులు తిడితే జేఏసీ అందరితో నిర్ణయం తీసుకొని పెన్ డౌన్ చేసి ఉద్యోగికి క్షమాపణలు చెప్పించామని గుర్తు చేశారు. ఆత్మ వంచన లేకుండా పని చేసినామని,టి ఎన్ జి ఓ అయిన టి జి ఓ అయినా అందరి కోసం పని చేసినామని అన్నారు. టీజీఓ అధ్యక్షుడిగా ఎన్నికవుతానని అనుకోలేదని,ఉద్యోగుల సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానన్నారు.అందరినీ కలుపుకొని పోయి సంఘ సమస్యలు సమస్యలు పరిష్కారం దిశగా,హక్కుల సాధన కోసం కృషి చేస్తానన్నారు.కొంతమంది వ్యక్తులు బురద జల్లాలని ప్రయత్నం చేస్తున్నారని, అవి మానుకోవాలని,లేనిపక్షంలో ఊరుకునేది లేదని హెచ్చరించారు.జిల్లాలో ఏ సమస్య వచ్చిన ఇక్కడే పరిష్కరించుకుంటామని,ఇక్కడ పరిష్కారం దొరకని సమస్యలు రాష్ట్రం నాయకత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు.

# బైక్ దొంగల అరెస్టు

**- 5 బైక్ లు రికవరీ..**



**కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్,అక్టోబర్ 05 :**
నిజామాబాద్ సీసీఎస్ పోలిసులు, రెండవ టౌన్ పోలీసులు సంయుక్తంగా ఇద్దరు బైక్ దొంగలను పట్టుకుని 5 బైక్ లను రికవరీ చేశారు.నిజామాబాద్ సీసీఎస్ సీఐ తెలిపిన ప్రకారం వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం సీసీఎస్, రెండవటౌన్ పోలిసులు నగరంలోని ఆర్ఆర్ చౌరస్తాలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా,నగరంలోని డైరీ పారంకు చెందిన నీల నర్సింహ,మోపాల్ మండలం ముదక్ పల్లికి చెందిన ఫేరోజ్ ఖాన్ లు బైక్ పై వెలుతుండగా పట్టుకుని ప్రశ్నించారు.వారి వద్ద బైక్ కు సంబందించిన పేపర్ లు లేకపోవడంతో దానిని దోంగ బైక్ గా నిర్ధారించి వారిని విచారించడంతో ఐదు బైక్ లు రికవరీ అయ్యాయి.వాటిలో 1,2,4,5పోలిస్ స్టేషన్ ల పరిధిలో చోరికి పాల్పడ్డవి గుర్తించినట్లు తెలిపారు. నర్సింహ,ఫెరోజ్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ తెలిపారు.

## ఆన్ లైన్ బెట్టింగ్ భూతానికి ముగ్గురు బలి...



కబురు న్యూస్,బోధన్ అక్టోబర్05..



ఆన్ లైన్ బెట్టింగ్ భూతానికి ముగ్గురు బలైన విషాద ఘటన వడ్డేపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. బోధన్ రూరల్ సీఐ విజయ్ తెలిపిన వివరాల ప్రకారం బోధన్ నియోజకవర్గం ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన రంగవనేని సురేష్ కుమారుడు హరీష్ ఆన్ లైన్ బెట్టింగ్ కు అలవాటు పడ్డాడు. ఆన్ లైన్ బెట్టింగ్ ఆడుతూ హరీష్ 18లక్షల రూపాయల వరకు పోగొట్టుకున్నట్లు సమాచారం. అప్పు కట్టడానికి తమ వ్యవసాయ పొలాన్ని అమ్మిన అప్పులు తీరకపోవడంతో తీవ్ర మనస్థాపానికి లోనై హరీష్ (22), తల్లి హేమలత (45), తండ్రి సురేష్ (53)ముగ్గురు శుక్రవారం ఇంట్లో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడినట్లు ఆయన తెలిపారు. శనివారం ఎడపల్లి ఎస్ఐ తో కలిసి ఏసీపీ శ్రీనివాస్ ఘటన స్థలానికి చేరుకుని స్థానికులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాలను బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ విజయ్ పేర్కొన్నారు.

## నీటి కుంటలో పడి వ్యక్తి మృతి...

కబురు న్యూస్,బోధన్ అక్టోబర్ 05..

పట్టణంలోని రాకాసిపేట్ ప్రాంతంలో ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు కాలుజారి నీటి కుంటలో పడి మృతి చెందడం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని రాకాసిపేట్ కాలనీకి చెందిన నర్సింలు అనే వ్యక్తి శుక్రవారం మద్యం మత్తులో తన ఇంటి సమీపంలోని కుంటలో పడి మృతి చెందినట్లు తెలిపారు. శనివారం సంఘటన స్థలానికి చేరుకున్న పట్టణ పోలీసులు స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళ శక్తి క్యాంటిన్ ప్రారంభం



కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,అక్టోబర్ 05 :

జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మహిళ శక్తి పథకాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ప్రతిమారాజ్ ప్రారంభించారు.శనివారం రోజున ఆసుపత్రిలో తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం మహిళా శక్తి అనే పథకం ప్రారంభించిన నేపథ్యంలో ప్రభత్వ అదేశాల మేరకు జీజీహెచ్ లో సూపరింటెండెంట్ ప్రతిమ రాజ్ మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ఆసుపత్రికి వచ్చే రోగులు,వారి సహాయకుల సౌకర్యార్థం ఆసుపత్రిలో క్యాంటిన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## బాన్సువాడలో సభ్యత్వ నమోదు చేపట్టిన టీఎన్జీవో నాయకులు

కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 5



బాన్సువాడ టిఎన్జీవో సంఘ నాయకులు శనివారం పలు ప్రభుత్వ కార్యాలయాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు టీఎన్జీవో నాయకులు సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ బలోపేతానికి ఉద్యోగులు అందరూ ఐకమత్యంగా ఉన్నట్లయితే సమస్య లను పరిష్కరించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో సంఘ సభ్యులు తులా శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, శివకుమార్, వెంకటేష్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు రక్షణ కిట్స్ అందజేసిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి





- గీత కార్మిక సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.. ఎమ్మెల్యే

కబురు న్యూస్, నిజామాబాద్ రూరల్,అక్టోబర్ 05 :

రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల రక్షణ కోసం బీసీ సంక్షేమ శాఖ, గీత కార్మిక సంఘం సహకారంతో కాటమయ్య రక్షణ కవచాలను రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో 52 మంది గీతాకార్మికులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం గౌడ సంక్షేమానికి కృషి చేస్తుందని,కార్మికుల రక్షణ ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గీత కార్మికులకు కిట్స్ పంపిణీ చేయడం వల్ల ప్రమాదాలను అరికట్టవచ్చన్నారు.ఈ సందర్భంగా గీత కార్మికులు పెన్షన్ల పంపిణీ చేయాలని,గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలు పంపిణీ చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి గీత కార్మికుల సంక్షేమానికి పాటుపడుతానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డెలిగేట్ శేఖర్ గౌడ్, చైర్మన్, బీసీ సంక్షేమ అధికారి రమేష్, కార్మిక సంఘం సలహాదారు పెద్ది వెంకట రాములు, కమిటీ సభ్యులు శేఖర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ బైరి మల్లేష్ గౌడ్, ఎక్సైజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య,వైద్యం,క్రీడలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- నా పట్ల పాత్రికేయుల సహకారం మరువలేనిది..
- నిజామాబాద్ స్మార్ట్ సిటీకి కృషి చేస్తా..
- నిజామాబాద్ లో కూడా త్వరలో హైడ్రా..
- మీడియాతో చిట్ చాట్ లో పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్..

కబురు న్యూస్,నిజామాబాద్ అక్టోబర్ 5 :



కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు విద్య,వైద్యం,క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.శనివారం ఓ ప్రైవేట్ హొటల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో చిట్ చాట్ కార్యక్రమంలో జర్నలిస్టుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.పాత్రికేయుల సహకారం మరువలేనిదని, రాజకీయ నాయకులు గుర్తింపుకు కీలక పాత్ర పోషిస్తారన్నారు.జర్నలిస్టుల కోసం ఇళ్ల స్థలాలకు నా సహాయం తప్పకుండా ఉంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ కి కట్టుబడి ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభత్వానికి ప్రజలపై చిత్త శుద్ధి ఉందని అన్నారు.రుణమాఫీ విషయంలో హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మాట్లాడడం సరికాదని,మీరు పదేళ్లలో ఎంత ఇచ్చారో కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలల్లో ఎంత ఇచ్చిందో మీరే తెల్సుకోవాలని ఎద్దేవ చేశారు.నిజామాబాద్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు విషయంలో తప్పకుండా న్యాయం చేస్తానని,మీరు ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేదని,మా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఇళ్ల పట్టాలు ఇచ్చేలా చొరవ చూపుతామన్నారు.మీడియా తనకు చాలా సపోర్టుగా నిలిచిందని ఎన్ఎస్ యు ఐ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు పేపర్లో ఫోటో వస్తదో రాదో అని ఎదురు చూసేవాడిని అలాంటి సమయంలో నాకు సపోర్టుగా నిలిచిన జర్నలిస్టులను ఎప్పటికీ మరిచిపోనన్నారు.106 సర్వే నంబర్ గంగస్తాన్ లో 14 ఎకరాలు ప్రభుత్వం స్థలం ఉందని జర్నలిస్టులు వివరించగా అది ప్రభుత్వ స్థలం అయితే మీకు అందించేలా చర్యలు చేపడతామన్నారు.నిజామాబాద్ లో కూడా త్వరలో హైడ్రా తీసుకొస్తామని అన్నారు.ప్రభుత్వ స్థలాలలో ఎక్కడైనా అక్రమ కట్టడాలు ఉంటే కూల్చి వేస్తామని వారు నా అన్నదమ్ములు బంధువులైన ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా తెలిపారు. మూసీనది విషయంలో ఇంతవరకు డీపీఆర్ రాలేదని, దాని రూపకల్పన ఇంకా జరగలేదని,బీఅర్ఎస్,బిజెపిలు ఏవేవో ఊహించుకొని మాట్లాడుతున్నారన్నారు.మూసి ప్రక్షాళన చేస్తున్నామని అక్కడ కొంతమంది తెలియక ఇల్లు స్థలాలు కొనుక్కున్నారని వారికి డబుల్ బెడ్రూంలు ఇచ్చే ఆలోచనలో ఉన్నామని అన్నారు.స్పోర్ట్స్ అనేది చాలా అవసరం.నేను ఒక స్పోర్ట్స్ మాన్ గా నిజామాబాద్ స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దుతా అన్నారు.పాత కలెక్టర్ కార్యాలయాన్ని ఒక మంచి స్టేడియంగా తయారు చేస్తామని అన్నారు.రాబోయే సర్పంచ్,ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు మరెన్నో పదవులు రానున్నాయని,జిల్లాలో చాలామందికి ఇంకా పోస్టులు దక్కనున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఉమ్మడి జిల్లాకు ఎయిర్ పోర్ట్ అవసరం ఉందని దాని విషయంలో చొరవ తీసుకుంటామన్నారు.మహిళ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.నిజామాబాదుకు స్మార్ట్ సిటీ రావలసి ఉందని, అమృత్ వచ్చిందనీ వంద కోట్లు మాత్రమే వచ్చిందని,స్మార్ట్ స్పీటీ కోసం ప్రయత్నం చేస్తున్నామన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ త్వరలోనే పూర్తి చేస్తామన్నారు.

# జిల్లాకు చేరుకున్న సీఎం కప్ క్రీడల టార్చ్ రిలే

- స్వాగతం పలికి ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్..









కబురు న్యూస్,నిజామాబాద్, అక్టోబర్ 05 :

క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్-2024 క్రీడా పోటీల టార్చ్ రిలే శనివారం సాయంత్రం నిజామాబాద్ కు చేరుకుంది. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శాసన మండలి సభ్యులు బి.మహేష్ కుమార్ గౌడ్ టార్చ్ రిలేకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా చేపట్టిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు.క్రీడాకారులు,ఇటీవలే శిక్షణ పూర్తి చేసుకున్న పోలీసు సిబ్బంది,వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు,విద్యార్థులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు.టార్చ్ రిలేను చేతబూని,పులాంగ్ చౌరస్తా నుండి ప్రధాన వీధుల గుండా పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు ర్యాలీ జరిపారు.ప్రతీ క్రీడాకారుడు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని జిల్లా యువజన,క్రీడల శాఖ అధికారి ముత్తెన్న ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.గ్రామ స్థాయి వరకు క్రీడలను విస్తరింపజేసి క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు,వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సి.ఎం. కప్ పోటీలను ను గ్రామ,మండల, జిల్లా,రాష్ట్ర స్థాయిలలో వివిధ విభాగాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందని వివరించారు.తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులు జాతీయ,అంతర్జాతీయ స్థాయి పోటీలలో సత్తా చాటేలా వారిని తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వసంకల్పమని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే సీఎం కప్ పోటీల గురించి క్రీడాకారులకు తెలిసేలా విస్తృత ప్రచారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు,ముఖ్య పట్టణాలు,నగరాల మీదుగా టార్చ్ రిలే నిర్వహిస్తోందని అన్నారు.ప్రభుత్వ ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా క్రీడాకారులు సీ.ఎం కప్ పోటీలలో ప్రతిభను చాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి,టార్చ్ రిలే కార్యక్రమ రాష్ట్ర సమన్వయకర్త కె.మధు,సంబంధిత శాఖల అధికారులు,క్రీడాకారులు,క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన వైద్య విధాన పరిషత్ కమిషనర్




**కబురు న్యూస్, నిజామాబాద్ అక్టోబర్ 05 :**
తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ ప్రజలకు అందించే ఆరోగ్య సదుపాయాలను పరిశీలించడం కోసం జిల్లాలకు ప్రత్యేకంగా అధికారులను నియమించారు.అందులో భాగంగా తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా. అజయ్ కుమార్ శనివారం జిల్లా ప్రభత్వ ఆసుపత్రిని సందర్శించారు.ముఖ్యంగా సీజనల్ జ్వరాల మీద ప్రత్యేక దృష్టితో ఫీవర్ వార్డు,ఇతర వార్డులను పరిశీలించారు.రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు.దానికి పేషెంట్లు స్పందిస్తూ ప్రభుత్వ ఆస్పత్రిలో తమకు మెరుగైన చికిత్సలను అందిస్తున్నారని అన్ని రకాల వసతులను కల్పిస్తున్నారని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సూపరింటెండెంట్ డా.ప్రతిమ రాజ్ పవర్ పాయింట్ ద్వారా ఆసుపత్రికి అవసరమైన మౌలిక సదుపాయాలు , ఇతర అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.దానికి వారు సానుకూలంగా స్పందిస్తూ ఈ సమాచారాన్ని మంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ రాజశ్రీ,డిసిహెచ్ శ్రీనివాస్,సర్వేలియన్స్ అధికారి నాగరాజు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆద్వర్యంలో వెంకటస్వామి జయంతి వేడుకలు




**కబురు న్యూస్, నిజామాబాద్ అక్టోబర్ 05 :**
నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ ఆదేశాల మేరకు శనివారం నిజామాబాద్ కమీషనరేటు కార్యాలయంలో శనివారం మాజీ కేంద్ర మంత్రి,ఎంపీ వెంకటస్వామి 95వ జయంతి వేడుకలు నిజామాబాద్ అదనపు డి.సి.పి ( అడ్మిన్ )బి. కోటేశ్వరరావు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు డి.సి.పి (అడ్మిన్) మాట్లాడుతూ,స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని,తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటాల్లో అన్ని దశల్లోనూ స్ఫూర్తిని నిలిపారని,పేదల పెన్నిదిగా పేరుగాంచారని తెలిపారు.భవిష్యత్తు తరాలకోసం అనునిత్యం ప్రతిఒక్కరు కష్టపడాలని, భావి తరాల కోసం బంగారు బాట వేయాలని పోలీస్ శాఖ సిబ్బందికి అదనపు డి.సి.పి పిలుపునిచ్చారు.ఈ జయంతి సందర్భంగా అదనపు డి.సి.పి (ఎ.ఆర్)శంకర్ నాయక్, ట్రాఫిక్ ఎ.సి.పి నారాయణ,పి.సి.ఆర్, సి.ఐ శ్రీనివాస్, ఆఫీస్ సూపరింటెండెంటులు శంకర్,బషీర్,పోలీస్ కార్యాలయం సిబ్బంది, సి.సి.ఆర్.బి సిబ్బంది, సి.ఎస్.బి సిబ్బంది,ఐ.టి కోర్ సిబ్బంది,పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, సెంట్రల్ కాంప్లెంటు సెల్ సిబ్బంది హాజరయ్యారు.

# గడ్డంవెంకటస్వామి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన మెదక్ జిల్లా ఏ ఎస్ పీ ఎస్. మహేందర్

**– సమకాలిన రాజకీయాలలో విశిష్టమైన రాజకీయ శైలిని అవలంబించిన మహానేత గడ్డం వెంకటస్వామి అని కొనియాడిన ఏ ఎస్ పి మహేందర్**




**కబురు న్యూస్, దినపత్రిక మెదక్/ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.**
మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. ఆదేశానుసారం జిల్లా అదనపు ఎస్ పి ఎస్.మహేందర్, గడ్డం వెంకటస్వామి జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎస్. మహేందర్ మాట్లాడుతూ సమకాలీన రాజకీయాల్లో విశిష్టమైన రాజకీయ శైలిని అవలంబించిన మహానేత గడ్డం వెంకటస్వామి కాక అని దళితులంటేనే వివక్షకు గురౌతున్న పరిస్థితులు. తిండి, గుడ్డ, గూడు ఉంటే చాలు అనుకునే దళిత సమాజం నుంచి భారత రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడని బడుగుల అస్తిత్వం కోసం తన జీవితాంతం శ్రమించి శ్రామికులు, పేదలకు గూడు కల్పించేందుకు గుడిసెలు వేయించి తన ఇంటిపేరే గుడిసెల వెంకటస్వామి అనుకునేలా సేవించిన గొప్ప నాయకుడు కాకా అని అన్నారు. పేదలకు పక్కా ఇండ్లు కట్టించడంలో దేశంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అగ్రగామి కావడానికి ఆయనే కారణం అని చెప్పడంలో సందేహం లేదు. ప్రజాప్రతినిధిగా, మంత్రిగా కేంద్ర ప్రభుత్వంలో కూడా బడుగుల కోసం ఎన్నో పథకాల రూపకల్పనకు తన ఆలోచనలతో భాగస్వామ్యం ఉన్న నాయకుడు. దళితులు విద్య ఉంటేనే తమ జీవితాలను బాగు చేసుకోగలరని విద్యా సంస్థను ఏర్పాటు చేసి లక్షలాది మందికి విద్యను అందించిన నాయకుడు. కార్మికశాఖను పటిష్టం చేయడమే కాకుండా అభాగ్యులను ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించిన ఉదారుడు గడ్డం వెంకటస్వామి కాక అని ఆయన సేవలను కొనియాడినారు.గడ్డం వెంకటస్వామి కాకగారికి నివాళులు అర్పించిన వారిలో డీసీఆర్బీ కి. ఐ. మధుసుధానగౌడ్ మినిస్టీరియల్ సిబ్బంది సూపరింటెండెట్ మణి వలియా నాయక్ అనురాధ ,సలీంగారు,సాగర్ ,సిసి శ్రీనివాస్ రెడ్డి ఎఆర్ ఎస్.ఐ శ్రీ. నరేష్ మహిపాల్ గారితో పాటు జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# హైడ్రాను భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పాటు అన్ని మండలలకు వర్తింప చేయాలి.......

**– చెరువు సికం భూములను ఆక్రమించి అద్దాలమేడలు కట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి........**
**– సిపిఐ ఎంఎల్ బరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్......**

**కబురు న్యూస్, భూపాలపల్లి: అక్టోబర్ 05**
రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాకు చట్టబద్ధత కల్పించి అన్యక్రాంతం ఆక్రమించుకున్న చెరువు సికం భూములను చెరువులను కాపాడాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆఫీసులో ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణ కార్యదర్శి చంద్రగిరి శంకర్ అధ్యక్షతన జరిగింది . ఈ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి మర పెల్లి మల్లేష్ హాజరై మాట్లాడుతూ..... జిల్లా కేంద్రంలో చెరువు సికం భూములను ఆక్రమించుకున్న వారిపై చర్య తీసుకుని, ఆ భూములను కాపాడాలని, మండల కేంద్రాల్లో చెరువు శిఖరం భూములను ఆక్రమించుకొని అద్దాల మెడలు కట్టిన వారిపై చర్యలు తీసుకుని ,చెరువులను రక్షించాలని జిల్లా వ్యాప్తంగా చెరువు సికం భూములను రెవిన్యూ అధికారుల చేత సమగ్రంగా సర్వే నిర్వహించి చెరువులను కాపాడాలని, అద్దాల మెడలో కట్టిన వాటిని కూల్చివేయాలని ,ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరుగుతుందనీ ,నిరుపేదలకు చట్టబద్ధత కల్పించి పట్టాలు ఇవ్వాలని,రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సమగ్ర సర్వే నిర్వహించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని, వారు అన్నారు.ఈ కార్యక్రమం లో ఐసా విద్యార్థి సంగం జిల్లా కార్యదర్శి శీలపాక నరేష్, పోషాలు ,కనకం సుమన్, రాకేష్ , తదితరులు పాల్గొన్నారు.

## - సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ అందజేసిన



## -మాజీ ఎంపిటిసి జ్యోతి స్వామి-

**కబురు న్యూస్,గజ్వేల్ అక్టోబర్ 05,**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కొల్గుర్ గ్రామంలో శనివారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది గ్రామనికి చెందిన కొల్చేల్మి బాల్ లక్ష్మి,19,000/-, చెన్న సువర్ణ , 13,500/, జీడిపల్లి కర్ణాకర్ 36,000/,ఇరువురికి సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందజేసిన మాజీ ఎంపిటిసి జ్యోతి స్వామి ,ఈ కార్యక్రమం పాల్గొన్న వారిలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ గొల్ల స్వామి, బి ఆర్ఎస్ నాయకులు పురం ఆంజనేయులు,జీడిపల్లి నారంరెడ్డి ,మల్ల సురేందర్,నిరుడి రాములు, పురం అనిల్, శెట్టి స్వామి,గొడుగు భాస్కర్,గొడుగు నర్సిములు, గొడుగు ఆగయ్య, లచ్చపతి, పురం బాలమల్లు,ఆశని శ్రీను, బి ఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఇల్లంతకుంటలో గడ్డం వెంకటస్వామి (కాక)95వ జయంతి వేడుకలు



**(మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో )**

**కబురు న్యూస్,జమ్మికుంట అక్టోబర్ 05**
ఇల్లందకుంటం: పెద్దపల్లి మాజీ పార్లమెంటు సభ్యుడు పేదలకు కార్మికులకు మెరుగైన జీవన సదుపాయాలను కల్పించడం కోసం విశేష కృషి చేసిన మాజీ కేంద్ర మంత్రివర్యులు గడ్డం వెంకటస్వామి 95వ జయంతి సందర్భంగా(కాక )చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రామారావు మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో కార్మికులకు వారి కుటుంబాలకు పెన్షన్స్ స్కీం అమలయ్యేలా చేసిన ఆధ్యుడు కాక అని ,పేదల కోసం నిగ్గదీసి అడగడంలో నిజం మాట్లాడడంలో కాక వెనుకడు వేసిన రోజు లేదని ,అంబేద్కర్ ఆశయాల కోసం చివరి శ్వాస వరకు పనిచేసిన మహానీయుడు అని, రాజకీయ భీష్ముడు కార్మిక బాంధవుడు అని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోడిశాల పరమేష్, పైడిపల్లి దేవేందర్,గుండ్ల వెంకన్న ,రాజేందర్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, పెద్ది కుమార్ ,రాజబాబు, కొమురయ్య, రాజయ్య ,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల తాళ్లపెల్లి, రేపాక, సోమారంపేట గ్రామాలలో శ్రీ కనక దుర్గ దేవి అమ్మవారి పూజ సామాగ్రికై 15555 పదిహేను వెల రూపాయల విరాళాలు అందజేసిన బెంద్రం.తిరుపతి రెడ్డి

**కబురు న్యూస్, సిరిసిల్ల అక్టోబర్ 5**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోనీ రేపాక గ్రామంలోని శ్రీ దుర్గ దేవి శర్న్నవరాత్రోత్సవాల మండపాల నిర్వాహకులకు పూజ సామాగ్రికి 5555 రూపాయల విరాళం అందించి, సోమారంపేట గ్రామంలో బస్టాండ్ వద్ద శ్రీ దుర్గా దేవి అమ్మవారి మండపాల నిర్వాహలకు పూజ సామాగ్రి కై 5055 రూపాయల విరాళాలుఅందించి, తాళ్లపెల్లి గ్రామంలోని హనుమాన్ టెంపుల్ వద్ద అమ్మవారి మండపాల నిర్వాహలకు పూజ సామాగ్రికై 5055 రూపాయల విరాళాలను BTR FOUNDTION ద్వారా అందజేసిన బెంద్రం.తిరుపతి రెడ్డి మాట్లాడతూ.. సమాస్త ప్రజలందరికి అమ్మవారి ఆశీస్సులు కలగాలని కోరుకుంటున్నామన్నారు. ఈ సేవా విరాళాలలో సేవా ప్రతినిధులు బొల్లం.రాంసాగర్, గుగ్గిళ్ల.ఆంజనేయులు, కోమిరే. లక్ష్మన్, గజ్జల.శ్రీనివాస్, సుదగోని.రాములు, గుగ్గిళ్ల. లక్ష్మన్, మేక.శ్రీనివాస్, కందారం.వెంకటచారి, దూస.రాజు, కోమటిరెడ్డి.అనిల్, నాంపెల్లి.శేఖర్, గుగ్గిళ్ల.శివకుమార్, నాంపెల్లి.అభినయ్, గుగ్గిళ్ల. సాయిప్రసాద్, చిలువెరీ.అర్జున్, సుదగోని.శ్రీనివా

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డినీ పరామర్శించిన సింగపురం ఇందిర...



**కబురు న్యూస్, జనగాం జిల్లా**
రాష్ట్ర పౌర సరఫరాల నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర శనివారం పరామర్శించారు కొండపూర్ లోని మంత్రి ఇంటికి వెళ్లి పురుషోత్తం రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు ఉత్తమ్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని పరామర్శించారు.

# వారి మాటలు నన్నెంతో బాధించాయి : ప్రియమణి



కబురు సినిమా అక్టోబర్ 5..

దక్షిణాదిలోనే కాకుండా బాలీవుడ్‌లోనూ నటిగా గుర్తింపు తెచ్చుకున్నారు ప్రియమణి తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. తన కెరీర్, పర్సనల్ లైఫ్ గురించి మాట్లాడారు. ముస్తాఫారాజ్‌తో వివాహం తర్వాత తాను ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నట్లు చెప్పారు."ముస్తాఫా రాజ్ నాకు ఎంతో కాలం నుంచి తెలుసు. మా అభిప్రాయాలు, ఇష్టాయిష్టాలు కలవడంతో పెద్దల అంగీకారంతో వివాహం చేసుకున్నాం. 2016లో నిశ్చితార్థమైన నాటినుంచి నేను ఎన్నో విమర్శలు ఎదుర్కొంటున్నా. వేరే మతానికి చెందిన వ్యక్తిని పెళ్లి చేసుకోవడాన్ని తప్పుబడుతూ పలువురు నన్ను ట్రోల్ చేశారు. ఇప్పటికీ చేస్తున్నారు కూడా. కొన్ని సందర్భాల్లో నేను వాటికి ప్రాధాన్యం ఇవ్వను. అయినప్పటికీ వారి మాటలు నన్నెంతో బాధించాయి. కులమతాలకతీతంగా పెళ్లి చేసుకున్న స్టార్లు ఎంతోమంది పరిశ్రమలో ఉన్నారు. కానీ, ఈ విషయంలో నన్నే ఎక్కువగా విమర్శించారు. ప్రేమ రెండు మనసులకు సంబంధించిన విషయం. ఆర్థికస్థిరత్వం, ప్రాంతం, భాష.. ఇలాంటి వ్యత్యాసాలు ప్రేమకు ఉండవు" అని ప్రియమణి చెప్పారు.'జవాన్'తో గతేడాది ప్రేక్షకులను అలరించారు ప్రియమణి. ఈ ఏడాది ఆమె నటించిన మూడు ప్రాజెక్ట్‌లు విడులయ్యాయి. 'మైదాన్', 'ఆర్టికల్ 370' మిశ్రమ స్పందనలకు పరిమితమయ్యాయి. 'భామాకలాపం 2'తో పాజిటివ్ టాక్ అందుకున్నారు. 2022లో విడుదలైన 'భామాకలాపం'కు కొనసాగింపుగా ఇది వచ్చింది. ప్రస్తుతం ఆమె కన్నడ, మలయాళంలో సినిమాలు చేస్తున్నారు.


# విజయ్ 69వ చిత్రం ప్రారంభం



కబురు సినిమా అక్టోబర్ 5..

రాజకీయ రంగ ప్రవేశం చేసిన తమిళ కథానాయకుడు విజయ్ 'గోట్' సినిమాతోనే కెరీర్‌కి ముగింపు పలుకుతారని భావించారంతా! కానీ ఆయన తన 69వ చిత్రాన్ని పట్టాలెక్కించారు. ఇదే విజయ్ ఆఖరి సినిమా అని తమిళ పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. హెచ్.వినోద్ దర్శకత్వంలో, కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై ఈ చిత్రం రూపొందుతోంది. వెంకట్ కె.నారాయణ నిర్మాత. విజయ్‌కి జోడీగా పూజాహెగ్డే నటిస్తోంది. బాబీ దేవోల్ ముఖ్య భూమిక పోషిస్తున్నారు. ప్రియమణి, మమితా బైజు, ప్రకాశ్‌రాజ్, గౌతమ్ మేనన్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్నారు. శుక్రవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైందీ చిత్రం. శనివారం నుంచి రెగ్యులర్ చిత్రీకరణని మొదలు పెడతారు. "మూడు దశాబ్దాలుగా వెండితెరపై విలక్షణ నటనతో బాక్సాఫీస్‌ని ప్రభావితం చేస్తున్న విజయ్ కెరీర్‌లో అత్యంత ప్రధానమైన, చరిత్రాత్మకమైన చిత్రమిది. అందుకు తగ్గట్టుగానే అత్యంత భారీగా, తరాలు గుర్తు పెట్టుకునేలా సినిమాని తెరకెక్కిస్తాం. పాన్ ఇండియా స్థాయిలో 2025 అక్టోబరులో మా చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తుంద"ని సినీ వర్గాలు తెలిపాయి. ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: సత్యన్ సూర్యన్, సంగీతం: అనిరుధ్.

# షారుక్ సాహసయాత్ర..?



కబురు సినిమా అక్టోబర్ 5..

యాక్షన్, ప్రేమకథలు, కామెడీ ఎంటర్‌టైనర్‌లతో మెప్పించిన బాలీవుడ్ కథానాయకుడు షారుక్ ఖాన్.. ఇప్పుడు తన రాబోయే చిత్రం కోసం సాహసికుడుగా అవతారమెత్తనున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే 'స్త్రీ 2'తో బ్లాక్‌బస్టర్ హిట్‌ను అందుకున్న దర్శకుడు అమర్ కౌశిక్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. "ఏడాది పూర్తి కావొస్తున్నా ఇప్పటి వరకూ తెరపైకి రాని షారుక్.. వచ్చే ఏడాది వరుసగా మూడు చిత్రాలని ప్రకటించడానికి సన్నాహాలు చేస్తున్నారు. అందులో ఒకటే ఈ ప్రాజెక్టు. కొంత కాలంగా అమర్ కౌశిక్, షారుక్‌ల మధ్య రాబోయే ఈ చిత్రం గురించి చర్చలు జరుగుతున్నాయి. భారీ బడ్జెట్‌తో అడ్వెంచర్ చిత్రంగా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ఇందులో అడవుల్లో సాహసయాత్ర చేసే వ్యక్తిగా మునుపెన్నడూ పోషించని పాత్రలో కనిపించనున్నారు షారుక్. త్వరలో పూర్తి వివరాల్ని అధికారికంగా వెల్లడించనున్నార"ని షారుక్ సన్నిహిత వర్గాలు

# 'దేవర 2'.. కొరటాల శివకు హాలీడేస్ ఇచ్చా: ఎన్టీఆర్



కబురు సినిమా అక్టోబర్ 5..

కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటించిన 'దేవర' మంచి విజయం సాధించి అభిమానుల్లో జోష్ నింపింది. ఈ చిత్రాన్ని రెండు పార్టులుగా ప్రేక్షకుల ముందుకుతీసుకురానున్న విషయం తెలిసిందే. మొదటి భాగం హిట్ కావడంతో రెండో భాగం కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తారక్ 'దేవర2' గురించి మాట్లాడారు.'దేవర' సీక్వెల్ ఎప్పుడొస్తుంది అనే ప్రశ్నకు సమాధానమిస్తూ.. "మొదటి భాగం చిత్రీకరణ సమయంలోనే పార్ట్2లో కొన్ని సన్నివేశాలు షూట్ చేశాం. ఫస్ట్ పార్ట్ మంచి విజయం సాధించడంతో మా బాధ్యత మరింత పెరిగింది. 'దేవర' కంటే దాని సీక్వెల్ ఇంకా బాగుంటుంది. దీన్ని ప్రేక్షకులకు నచ్చేలా తీయడానికి మేం కొంత సమయం తీసుకోవాలనుకుంటున్నాం. ఇప్పటికే దీనికి సంబంధించిన కథ కూడా సిద్ధమైంది. దానికి మెరుగులు దిద్దాలి. కొరటాల శివ ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. అందుకే ఓ నెలన్నర పాటు విశ్రాంతి తీసుకోమని చెప్పా. ఏమీ ఆలోచించకుండా ఎక్కడికైనా వెళ్లి ఎంజాయ్ చేసి రమ్మన్నాను. ఆ హాలీడేస్ నుంచి వచ్చాక దీని పనులు ప్రారంభిస్తాం" అని చెప్పారు.లాస్ ఏంజెలెస్ తనకు మరో హోంటౌన్ అని ఎన్టీఆర్ చెప్పారు. 'ఆర్‌ఆర్‌ఆర్' సినిమా తర్వాత ఆ ప్రాంతం తన మనసుకు దగ్గరైందన్నారు. 'దేవర' విడుదల సమయంలో తాను విదేశాల్లో ఉన్నట్లు చెప్పారు. 24 ఏళ్ల సినీ కెరీర్‌లో తన సినిమా రిలీజ్ రోజు ఇంట్లో లేకుండా ఉండడం మొదటిసారి అని తెలిపారు. ఇక ప్రీ సేల్ బుకింగ్స్‌లోనే రికార్డులు సొంతం చేసుకున్న 'దేవర' విడుదల తర్వాత కూడా అదే జోష్ కొనసాగిస్తోంది. ఇప్పటివరకు రూ.405

# షూట్ కంటే రజనీకాంత్ ఆరోగ్యం మాకు ముఖ్యం : లోకేశ్ కనగరాజ్





కబురు సినిమా అక్టోబర్ 5..

అగ్ర నటుడు రజనీకాంత్ ఇటీవల అనారోగ్యానికి గురైన విషయం తెలిసిందే. చికిత్స అనంతరం కోలుకున్న ఆయన గురువారం రాత్రి ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఇదిలా ఉండగా, రజనీకాంత్ ఆరోగ్యం విషయంలో 'కూలీ' చిత్ర బృందాన్ని తప్పుబడుతూ పలు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీనిని ఉద్దేశించి చిత్ర దర్శకుడు లోకేశ్ కనగరాజ్ స్పందించారు. ఆయా వార్తల్లో నిజం లేదని.. అలాంటి ప్రచారాలు చూస్తుంటే ఎంతో బాధగా ఉంటుందని అన్నారు."నెట్టింట చక్కర్లు కొడుతున్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదు. దాదాపు నెల రోజుల క్రితం వైజాగ్ షెడ్యూల్‌లో తన ఆరోగ్యం గురించి రజనీకాంత్ మాతో చెప్పారు. తానొక సర్జరీ చేయించుకోవాల్సి ఉందన్నారు. ఈ క్రమంలోనే మేము సెప్టెంబర్ 28 నాటికి ఆయనకు సంబంధించిన ముఖ్యమైన షూటింగ్ పోర్షన్ పూర్తి చేశాం. 30వ తేదీన ఆయన ఆస్పత్రిలో జాయిన్ అయ్యారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. నేను ఆయనతో మాట్లాడాను. ఆయన ఆరోగ్యం కంటే షూటింగ్ మాకు ముఖ్యం కాదు. కాబట్టి ఏదైనా విషయంపై పూర్తి అవగాహన వచ్చిన తర్వాతే ఇలాంటి వార్తలు రాయండి అని కోరుతున్నా" అని లోకేశ్ కనగరాజ్ చెప్పారు. అక్టోబర్ 15 తర్వాత రజనీకాంత్ తిరిగి సెట్‌లోకి అడుగుపెడతారని లోకేశ్ తెలిపారు.రజనీకాంత్ 171గా మూవీ రూపుదిద్దుకుంటోంది. 'లియో' తర్వాత లోకేశ్ కనగరాజ్ తెరకెక్కిస్తోన్న చిత్రమిది. బంగారం స్మగ్లింగ్ నేపథ్యంతో సాగే యాక్షన్ థ్రిల్లర్‌గా ఇది సిద్ధమవుతోంది. నాగార్జున, ఉపేంద్ర, సౌబిన్ షాహిర్, శ్రుతి హాసన్, సత్యరాజ్ ఈ ప్రాజెక్టులో భాగమయ్యారు. కూలీ నెంబర్ 1421గా రజనీకాంత్ దేవా రోల్ ప్లే చేస్తుండగా.. సైమన్‌గా నాగార్జున కనిపించనున్నారు.రజనీకాంత్ ఆరోగ్యం విషయానికి వస్తే.. సెప్టెంబర్ 30న ఆయన చెన్నైలోని ప్రముఖ ఆస్పత్రిలో చేరారు. గుండె నుంచి బయటకు వచ్చే ప్రధాన రక్తనాళంలో వాపు ఏర్పడినట్లు వైద్యులు గుర్తించారు. ట్రాన్స్‌కాథెటర్ పద్ధతి ద్వారా చికిత్స అందించి స్టెంట్ అమర్చారు. ఆరోగ్యం నిలకడగా ఉండటంతో ఆయన్ని గురువారం రాత్రి డిశ్చార్జ్ చేశారు. కొన్ని వారాల పాటు విశ్రాంతి అవసరమని తెలిపారు

# రాజేంద్రప్రసాద్ ఇంట విషాదం..

## చంద్రబాబు, పవన్ సంతాపం



రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి (38) మరణం దిగ్భ్రాంతి కలిగించిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. "సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి చిన్న వయసులోనే అకాల మరణానికి గురికావడం అత్యంత దురదృష్టకరం. ఈ విషాద సమయంలో ఆ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నాను. గాయత్రి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని కోరుకుంటున్నాను" అని చంద్రబాబు సంతాపం తెలియజేశారు. హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గాయత్రి తుదిశ్వాస విడిచారు. దీంతో ఆ కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది. సినీ, రాజకీయ ప్రముఖులు రాజేంద్రప్రసాద్‌ను పరామర్శిస్తున్నారు.

"ప్రముఖ నటుడు రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి హఠాన్మరణం దిగ్భ్రాంతి కలిగించింది. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. పుత్రిక వియోగాన్ని తట్టుకొనే మనోధైర్యాన్ని ఆయనకు ఇవ్వాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నాను"- **ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**

"నటుడు రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి మృతి బాధాకరం. ఆమె ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను. కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను"- **ఏపీ మంత్రి లోకేశ్**

"నాకు అత్యంత ఆప్తులైన రాజేంద్ర ప్రసాద్ గారి కుమార్తె గాయత్రి మరణం చాలా విషాదకరం. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. ఆయన కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను" **-ఎన్టీఆర్**

" రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి హఠాన్మరణం మనసును ఎంతో కలచివేసింది. కుమార్తెలో అమ్మను చూసుకున్న ఆయనకు ఇలాంటి కష్టం రావడం అత్యంత బాధాకరం. ఆయనకు నా ప్రగాఢ సంతాపం. ఈ కష్ట సమయాన్ని తట్టుకుని నిలబడే మనోస్థైర్యాన్ని , ధైర్యాన్ని దేవుడు ఆయన కుటుంబానికి ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను" **- సాయి దుర్గా తేజ్**

"రాజేంద్రప్రసాద్ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఆ కుటుంబం పడుతున్న బాధను ఊహించలేం. దేవుడు ఆయనకు ధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నా" **- వరుణ్ తేజ్**

"రాజేంద్రప్రసాద్ కుమార్తె కన్నుమూయడం చాలా బాధాకరం. ఈ కష్ట సమయంలో ఆయనకు, ఆయన కుటుంబసభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నా. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలి" **- నవదీప్**

రాజేంద్రప్రసాద్‌కు ఆయన కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఎంతో బాధగా ఉంది **- కీర్తి సురేశ్**

నా సోదరుడు రాజేంద్రప్రసాద్‌కు సానుభూతి తెలియజేస్తున్నా. ఈ కష్ట సమయాన్ని ఆ కుటుంబం ధైర్యంగా ఎదుర్కోవాలని ప్రార్థిస్తున్నా **- నరేశ్**

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com